
WWW.nindam.co.in
Andhrapradesh
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఫిబ్రవరి 13, 2024 | సంపుటి - 20 | సంచిక 155 | వెల - 6 | పేజీలు - 12

## భారత మాజీ నౌకాధికారులకు విముక్తి



### భారత్‌కు అప్పగించిన ఖతార్
### దౌత్యపరంగా విజయం సాధించిన మోడీ

ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనిమిది మంది భారత నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. 18 నెలలుగా వీరు అక్కడి జైల్లో ఉన్నారు. వీరికి విధించిన మరణ దండనను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చిన విషయం తెలిసిందే.

05

## ఉద్యోగాల ఆశచూపి.. అంగన్‌వాడీలపై సామూహిక అత్యాచారం


### మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్లపై కేసులు
### రాజస్థాన్‌లో ఘోర ఘటన

ఉద్యోగం ఆశ చూపించి 20మంది మహిళలపై ఇద్దరు అధికారులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటన రాజస్థాన్ లోని పాలి జిల్లా సిరోహిలో కేసు నమోదైంది. సిరోహి మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ మహేంద్ర మేవాడా, మాజీ కమిషనర్ మహేంద్ర చౌదరిపై గ్యాంగ్ రేప్ కేసు ఫిర్యాదు వచ్చింది. రెండు నెలల క్రితం అంగన్ వాడీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ పాలి జిల్లాకు చెందిన మహిళపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు డీఎస్పీ పరాస్ చౌదరికి ఫిర్యాదు చేసింది.

05

## ప్రాథఃస్మరనీయుడు థామస్ అల్వా ఎడిసన్

### విద్యుత్ వెలుగులు విరజిమ్మచేసిన మహానుభావుడు



తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ అల్వా ఎడిసన్ నేడు ఆయన జయంతి..1847, ఫిబ్రవరి 11న, అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో మిలాన్ అనే పట్టణంలో జన్మించారు..

05

## రైతుసంఘాల ఛలో ఢిల్లీ

### అష్టదిగ్బంధనం చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ: రైతు సంఘాలు మరోసారి కదం తొక్కాయి. తమ డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం దేశ రాజధానిలో భారీ నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశాయి. దీంతో అప్రమత్తం అయిన ప్రభుత్వం ఢిల్లీని దిగ్బంధనం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

05



# విచారణ వాయిదా..

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటీషన్‌పై సుప్రీంలో కీలక పరిణామం..!

## ఈ నెల 26వ తేదీకి పోస్ట్‌పోన్

ఏపీలో ఎన్నికల సమయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చంద్రబాబు పైన సీఐడీ నమోదు చేసిన కేసుల్లో వరుసగా ఛార్జ్ షీట్లు దాఖలు చేస్తున్నారు. ఇదే సమయంలో స్కిల్ స్కాంలో హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ ను రద్దు చేయాలని సీఐడీ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీని పైన సుప్రీం ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. చంద్రబాబు న్యాయవాదుల అభ్యర్ధన మేరకు ఈ కేసు విచారణ ఫిబ్రవరి 26వ తేదీకి వాయిదా వేసింది.

02

**అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):**

స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది.. స్కిల్ కేసులో హైకోర్టు చంద్రబాబుకి ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ జరపనుంది. జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో తమ వాదనలు, ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని సీఐడీ తమ పిటిషన్‌లో పేర్కొంది. అలాగే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందన్న అంశాన్ని కూడా హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని పిటిషన్‌లో తెలిపింది. దీంతో వెంటనే చంద్రబాబు బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును ఏపీ సీఐడీ కోరుతోంది.

# ఆసక్తికరంగా పొలిట్రిక్స్

## ఢిల్లీ కేంద్రంగా జగన్ రాజకీయం

## హస్తిన కేంద్రంగా ఏపీలో పొత్తుల చర్చలు



ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. సీఎం జగన్ ఇప్పటికే ఎన్నికల సమరశంఖం పూరించారు. అభ్యర్దుల ఖరారు తుది దశకు చేరింది. టీడీపీ, జనసేన రెండు పార్టీలు జగన్ ఓటమి లక్ష్యంగా ఒక్కటయ్యాయి. బీజేపీ ఈ రెండు పార్టీలతో కలిసి రావటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సమయంలోనే జగన్ అలర్ట్ అయ్యారు. ఢిల్లీ కేంద్రంగా రాజకీయం మొదలు పెట్టారు.

02

**అమరావతి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**

ప్రస్తుత పరిణామాలు అన్నీ జగన్ కోరుకున్న విధంగానే జరుగుతున్నాయి. ఏపీలో కొత్త రాజకీయం తెర మీదకు వచ్చింది. ఢిల్లీ కేంద్రంగా ఏపీలో పొత్తుల చర్చలు మొదలయ్యాయి. 2014 రాజకీయ పొత్తులు ఖాయంగా కనిపిస్తున్నాయి. కానీ, దీని వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. చంద్రబాబు ఢిల్లీలో అమిత్ షాతో పొత్తుల పైన చర్చలు చేసారు. ఎన్డీఏలో చేరేందుకు చంద్రబాబు అంగీకారం తెలిపారు. అంతే, మరుసటి రోజు సీఎం జగన్ కు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. ప్రధాని మోదీతో జగన్ సదీర్ఘ భేటీ నిర్వహించారు. ఇటు చంద్రబాబును పొత్తుకు ఆహ్వానించి..అటు జగన్ తో మంతనాలతో టీడీపీ క్యాంపులో ఆయోమయం నెలకొంది. బీజేపీతో ఓట్ల పరంగా టీడీపీకి ప్రయోజనం

## వైసీపీ ఇన్‌ఛార్జ్‌ల మార్పు..?

### తాజా జాబితాలో వీరేనా ?

**అమరావతి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**

ఏపీలో అధికార వైసీపీ చేస్తున్న ఇన్ ఛార్జ్ ల మార్పులు మరికొంతకాలం కొనసాగే అవకాశాలున్నాయి. వైసీపీ ఇన్ ఛార్జ్ ల మార్పుల్లో భాగంగా ఇప్పటికే 60 మందికి పైగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు స్థానభ్రంశం తప్పలేదు. అలాగే పలువురు ఎంపీలకు కూడా ఈసారి సీట్లు దక్కడం లేదు. దీంతో వీరిలో పలువురు పార్టీలు మారిపోతున్నారు కూడా. ఈ నేపథ్యంలో తిరిగి వారిలో కొందరిని రప్పించుకుని సీఎం జగన్ చర్చలు జరుపుతున్నారు. అలాగే మరికొందరు ఎమ్మెల్యేలతోనూ జగన్ ఇవాళ భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపడుతున్న వైసీపీ ఇన్ ఛార్జ్ ల మార్పుల్లో భాగంగా మరో జాబితా విడుదల చేసేందుకు సీఎం జగన్ ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు.

02



## వైభవంగా శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి:**

కలియుగ ప్రత్యక్ష దైవం, శేషాచల కొండలపై కొలువుతీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలతో పాటు, విశేష వేడుకలు జరుగుతున్నాయి. తిరుమల శ్రీవారికి అనుబంధంగా ఉన్న అనేక ఆలయాలలోనూ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. తిరుపతి శేషాచల పర్వత మూలంలో వెలసిన

02

### కృష్ణా నది ప్రాజెక్టుల వివాదంలో

## షర్మిల మద్దతెవరికి..?

**అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):**



ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో జలయుద్ధం మొదలైంది. జగన్ ప్రభుత్వానికి మేలు చేసేలా కేసీఆర్ నాడు నిర్ణయాలు తీసుకున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఏం జరిగిందో వివరిస్తూ అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తోంది. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ అసెంబ్లీలో తీర్మానం ప్రతిపాదించింది. నాడు ఈ నీటి వివాదాలపై వైఎస్సార్టీపీ చీఫ్ గా స్పందించిన షర్మిల ఇప్పుడు ఏపీసీసీ చీఫ్ గా ఏ స్టాండ్ తో ఉంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

02

## సోషల్ మీడియాలో సీబీఎస్ఈ లోగో పేరుతో తప్పుడు సమాచారం

02

### నమ్మవద్దని సీబీఎస్ఈ విద్యార్థులకు బోర్డు హెచ్చరిక

# ఆసక్తికరంగా రాజకీయం..

**మొదటిపేజీ తరువాయి**

లేకపోయినా..జగన్ పైన ఎలక్షన్ చేయాలంటే కేంద్రంలో ఉన్న బీజేపీ మద్దతు అవసరమనేది చంద్రబాబు ఆలోచన. ఇక్కడే చంద్రబాబు బలహీనతలను బీజేపీ గుర్తించింది. అటు జగన్ వేగంగా కదిలారు. ప్రధానితో జగన్ సుదీర్ఘ భేటీతో చంద్రబాబు క్యాంపులో సందేహాలు పెరిగాయి. తమ పొత్తు ద్వారా బీజేపీ ఇక వైసీపీని దూరం పెడుతుందని భావించారు. కానీ, ఇటు తమతో పొత్తు..అటు జగన్ తో స్నేహం అన్నట్లుగా బీజేపీ తీరు టీడీపీ క్యాంపు అంతు చిక్కటం లేదు. అదే సమయంలో బీజేపీతో దూరంగా ఉంటే నష్టం తప్పదనే ఆందోళన వెంటాడుతోంది. ఇదే సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ సీట్ల లెక్కలు కీలకంగా మారుతున్నాయి. సీట్ల ఖరారులో బీజేపీ పట్టు బిగిస్తోంది. ఖచ్చితంగా తమ రెండు పార్టీలకు 50 అసెంబ్లీ, 10 ఎంపీ స్థానాలు ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. బీజేపీకి కోరిన విధంగా సీట్లు ఇస్తే సొంత పార్టీ నుంచి సమస్యలు వస్తాయి. ఇవ్వకపోతే బీజేపీతో పొత్తు సందేహంగా కనిపిస్తోంది. బీజేపీ నేతలు పొత్తు ప్రకటన పైన చేస్తున్న ఆలస్యం పైన టీడీపీలో అనుమానాలు పెరుగుతున్నాయి. ఏపీ సమీకరణాలు : పొత్తులో భాగంగా టీడీపీతో బీజేపీ కలిసినా..మూడో సారి అధికారంలోకి వచ్చినా బీజేపీకి లోక్ సభ లో ఎవరి మద్దతు అవసరం రాకపోవచ్చు. రాజ్యసభలో మద్దతు అవసరం. రాజ్యసభలో వైసీపీ సీట్ల సంఖ్య 11కు చేరుతుంది. టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోవటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. బీజేపీ నాన్చుడు ధోరణితో సీట్ల వ్యవహారం పైన సమయం గడిచిపోతోంది. అటు వైసీపీ అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఇక్కడ మూడు పార్టీల మధ్య క్షేత్ర స్థాయిలో సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. అది అసలు సమస్య కాబోతోంది. జగన్ పథకాలు ఇప్పటికే ప్రజల్లో అమలవుతున్నాయి. ఈ సారి సంక్షేమమే ప్రధాన ఎన్నికల అజెండాగా మారబోతోంది.టీడీపీ ప్రకటించిన సంక్షేమానికి ప్రచారం అవసరం. కానీ, సమయం తక్కువగా ఉంది.

## వైభవంగా శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి**

కపిలేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1వతేదీ నుండి 10వ తేదీవరకు అత్యంత వైభవోపేతంగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 29వ తేదీన శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా కపిలేశ్వర స్వామి వారికి ఉదయం ప్రతిరోజు 7 గంటల నుండి 9 గంటల వరకు, అలాగే రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరగనున్నాయి. ఇక బ్రహ్మోత్సవాలు విశేషాల వివరాల్లోకి వెళితే మార్చి ఒకటవ తేదీన ఉదయం ధ్వజారోహణం జరుగుతుంది. రాత్రి స్వామివారు హంస వాహనంపై ఊరేగుతారు. మార్చి రెండవ తేదీన ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇస్తారు. మార్చి 3వ తేదీన ఉదయం భూత వాహనంపై, రాత్రి సింహ వాహనంపై స్వామి ప్రజలను కరుణిస్తారు. మార్చి 4వ తేదీన ఉదయం మకర వాహనంపై, రాత్రి శేష వాహనంపై స్వామివారు విహరిస్తారు. మార్చి 5వ తేదీన తిరుచ్చి ఉత్సవం జరుగుతుంది. అధికార నంది వాహనం పైన స్వామి కనువిందు చేస్తారు. మార్చి ఆరవ తేదీన ఉదయం వ్యాఘ్ర వాహనంపై, గజ వాహనంపై స్వామివారు ఊరేగుతారు. మార్చి 7వ తేదీన ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి అశ్వవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. మార్చి 8వ తేదీన ఉదయం రథోత్సవం భోగి తేరు జరగనుండగా, అదే రోజు రాత్రి నంది వాహనంపై స్వామి ఊరేగుతారు. మార్చి 9వ తేదీన ఉదయం పురుషామృగవాహనంపై ఊరేగే స్వామికి, సాయంత్రం కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. ఆపై రాత్రి తిరుచ్చి ఉత్సవం అత్యంత ఘనంగా జరుగుతుంది. మార్చి 10వ తేదీ ఉదయం త్రిశూల స్నానం మరియు యంత్రం ధ్వజావరోహణం, రాత్రి రావణాసురుని సంహారం నిర్వహిస్తారు. ఇక కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు విభిన్న కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కోలాటాలు, భజన కార్యక్రమాలతో పాటు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమాచార్య సంకీర్తనలను ఆలపించి బ్రహ్మోత్సవాలలో భక్తి భావాన్ని నింపనున్నారు.

## విచారణ వాయిదా..

**మొదటిపేజీ తరువాయి**

కాగా జనవరి 19న విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలుకు సమయం కావాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీంతో ఇరు పక్షాలు తమ వాదనలను లిఖిత పూర్వకంగా సమర్పించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తిరిగి ఈ రోజు ధర్మానం ముందుకు విచారణకు వచ్చింది. ఈ సమయంలో చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా కొన్ని ఇబ్బందుల కారణంగా హరీష్ సాల్వే ఈ రోజున కోర్టుకు రాలేకపోయారని వివరించారు. మూడు వారాలు వాయిదా వేయాలని అభ్యర్ధించారు. దీని పైన స్పందించిన ప్రభుత్వ న్యాయవాది రంజిత్ కుమార్ వీలైనంత త్వరగా డేట్ ఇవ్వాలని కోరారు. దీంతో, రెండు వారాలు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్న ధర్మానం..తదుపరి విచారణకు ఈ నెల 26వ తేదీకి వాయిదా వేస్తూ నిర్ణయం వెలువరించారు.

**సోషల్ మీడియాలో సీబీఎస్ఈ లోగో పేరుతో తప్పుడు సమాచారం**

న్యూఢిల్లీ: సీబీఎస్ఈ విద్యార్థులకు బోర్డు హెచ్చరికలు జారీ చేసింది. పరీక్షలు ప్రారంభమవుతున్న వేళ సోషల్ మీడియాలో సీబీఎస్ఈ లోగో పేరుతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే హ్యాండిల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు, టీచర్లకు సూచించింది . ఈనెల 15 నుంచి సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. అయితే సామాజిక మాధ్యమాల్లో సీబీఎస్ఈ పేరుతో తప్పుడు సమాచారం జరుగుతున్నట్లుగా బోర్డు గుర్తించింది. దీంతో ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తమ బోర్డు పేరుతో అనేక నకిలీ ఖాతాలు ఉన్నాయని.. వాటిని ఫాలో కావొద్దని కోరింది. హ్యాండిల్ మాత్రమే తమదని.. దీంట్లో వచ్చిన సమాచారం మాత్రమే అధికారికమని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని కోరింది. ఈ సందర్భంగా 30 నకిలీ ఖాతాల జాబితాను విడుదల చేసింది. బోర్డు పేరు, లోగో పెట్టుకొని ఈ హ్యాండిల్స్ నకిలీ సమాచారం వ్యాప్తి చేస్తున్నాయని.. విద్యార్థులు, తల్లిదండ్రుల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది.

# బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషన్‌గా మారింది




### మధ్యప్రదేశ్ మున్సిపల్ అధికారులకు హైకోర్టు చురకలు

ఉజ్జయిని :
మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఇంటి కూల్చివేత కేసులో మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇండోర్ హైకోర్టు చురకలంటించింది. ఎవరి ఇంటినైనా కూల్చడం ఫ్యాషన్‌గా మారిందని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. దోషులకు కోర్టు జరిమానా కూడా విధించింది. బుల్డోజర్‌తో ఇంటిని కూల్చిన చర్యపై హైకోర్టు ప్రశ్నలు సంధించింది. ఇండోర్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ వివేక్ రుషియా మాట్లాడుతూ.. సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా ఇప్పుడు ఏ ఇంటినైనా కూల్చివేయడం 'ఫ్యాషన్'గా మారిపోయిందని వ్యాఖ్యానించారు.ఉజ్జయినిలో ఓ కేసుకు సంబంధించి నిందితుడి భార్య హైకోర్టును ఆశ్రయించగా.. ఈమేరకు వ్యాఖ్యలు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రాహుల్ లంగ్రి అనే వ్యక్తి ఓ ఆస్తి వివాదంలో ఒక వ్యక్తిని బెదిరించి అతడిపై దాడి చేశాడు. దీంతో ఆ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో రాహుల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. అనంతరం పోలీసులు, మున్సిపల్ అధికారులు కలిసి రాహుల్‌కు చెందిన రెండంతస్తుల భవనాన్ని కూలగొట్టారు. ఈ చర్యలపై రాహుల్ భార్య రాధ కోర్టును ఆశ్రయించింది.ఈ భవనంపై చర్య తీసుకొనే సమయంలో ప్రస్తుత యజమానులకు కాకుండా గత యజమానులకే నోటీసులిచ్చారని ఆమె ఆరోపించారు. తమ గృహం అక్రమ నిర్మాణం కాదని ఆమె వాదించారు. ఆ ఇల్లు హౌసింగ్ బోర్డులో నమోదైందని.. బ్యాంకు లోన్ కూడా పొందామన్నారు. ఈ కేసుపై విచారణ అనంతరం జస్టిస్ వివేక్ రుషియా తీర్పు వెలువరించారు. ఇంటిని కూల్చివేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. రూల్స్‌కు విరుద్ధంగా ఇళ్లను కూల్చడం, అనంతరం వాటిని పేపర్‌లో పబ్లిష్ చేయించుకోవడం ఫ్యాషన్‌గా మారిందని జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఇంటిని కూల్చే బదులు రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహజ న్యాయ సూత్రాన్ని పాటించకుండానే కూల్చివేతలకు పాల్పడ్డారని ఉజ్జయిని అధికారులపై జస్టిస్ వివేక్ రుషియా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధకు రూ.లక్ష, ఆమె అత్త విమలా గుర్జర్‌కు మరో రూ.లక్ష పరిహారం కింద ఇవ్వాలని జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే న్యాయమూర్తి తీర్పుపై బాధిత మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీలు చేస్తామని చెప్పారు.

# "హరీశ్, కడియంలా మేము జీ హుజూర్ బ్యాచ్ కాదు

### మేం పదవుల కోసం పాకులాడే వాళ్లం కాదు

### హరీశ్‌ను మా పార్టీలోకి రమ్మంటున్నాం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్ : 'మాజీ మంత్రి హరీశ్‌రావు.. రైట్ పర్సన్ ఇన్ రాంగ్ పార్టీ' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా ఆయన మాట్లాడారు. భారాసలో ఉన్నా హరీశ్‌కు ప్రయోజనం లేదని.. కాంగ్రెస్‌లోకి వస్తే తీసుకుంటామని చెప్పారు. ఇందుకు 25 మంది భారాస ఎమ్మెల్యేలతో పార్టీలోకి రావాలని షరతు పెట్టారు. అప్పుడు ఆయనకు దేవాదాయశాఖ ఇస్తామన్నారు. భారాస హయాంలో చేసిన పాపాలను కడుక్కోవడానికి ఈ మంత్రి పదవి ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. "హరీశ్, కడియంలా మేము జీ హుజూర్ బ్యాచ్ కాదు. మేం పదవుల కోసం పాకులాడే వాళ్లం కాదు.. ప్రజల కోసం ఉండేవాళ్లం. ఉద్యమ సమయంలో పదవులను వదులుకున్న చరిత్ర మాది. భారాస చీప్ పాలిటిక్స్ మానుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో చీలిక తీసుకురావాలని చూస్తున్నారు. గతంలో మాకు ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేశారు. ఇప్పుడు తెలంగాణను కాపాడుకునే బాధ్యత మాపై పడిరది. భారాస నల్గొండ సభకు జనం వచ్చే అవకాశం లేదు.. అట్టర్ ఫ్లాప్ అవుతుంది. కేటీఆర్‌కు దమ్ముంటే పార్టీని నడపాలి. హరీశ్‌ను మా పార్టీలోకి రమ్మంటున్నాం.. ఆయన కష్టపడతారు.. అక్కడ భవిష్యత్ లేదు'' అని చెప్పారు.

# కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?

**అసెంబ్లీకి రాని కేసీఆర్ నల్గొండకు ఎలా వెళ్తారు..?**

**అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా భట్టి**

హైదరాబాద్ : అసెంబ్లీకి రాని వ్యక్తి.. మంగళవారం నల్గొండలో అసెంబ్లీకి వెళ్తావా అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపాలని కోరితే ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని విమర్శించారు . అసెంబ్లీకి రాని వ్యక్తి రేపు బహిరంగ సభకు వెళ్తారా అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ ఈఎన్‌సీ మురళీధరరావు తమకు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. పదవీ విరమణ చేసినా పదేళ్లపాటు బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కొనసాగించారని విమర్శించారు. కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో చాలా మంది బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని%ౌా% వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈఎన్సీ మురళీధరరావు చేత బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మాట్లాడిరచిందని ఆయన ఆరోపించారు. రిటైర్ అయినప్పటికీ ఆయనను పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్?లో రేయింబవళ్లు పనులు జరుగుతుంటే గత ప్రభుత్వం ప్రశ్నించలేదని అడిగారు. శ్రీశైలంలో ఫ్లడ్?లైట్లు పెట్టి మరీ పనులు చేసిందని తెలిపారు. గోదావరి జలాలు, శ్రీశైలంలో మన భూభాగాలున్నాయని వాటి కోసం ఒప్పందాలు చేసుకున్నాం అనడం అర్ధరహితం అన్నారు. తెలంగాణ నీళ్ల కోసమే పుట్టిందని, వాటి కోసమే పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. కనీసం ఇప్పుడైనా ఆ నీటిని సమర్ధవంతంగా వాడుకోవడానికి ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగుతుంటే గతంలో జరిగినవి మళ్లీ గుర్తు చేసుకుని రాష్ట్రానికి అన్యాయం చేయకూడదని కోరారు.

# తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

## హుక్కా కేంద్రాలను నిషేధిస్తూ చట్టం

**పొగాకు ఉత్పత్తుల ప్రచరాంపైనా రాష్ట్రం నిషేధం ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనభ**

హైదరాబాద్ :
తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేదించే సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం. ఒక సిగరెట్‌తో పోల్చితే, ఒక హుక్కా సెషన్‌లో దాదాపు 125 రెట్లు పొగ, 25 రెట్లు తారు , 2.5 రెట్లు నికోటిన్, 10 రెట్లు కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత దానికి బానిసలవుతారు. ఈ పోకడ ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్ హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా బ్యాన్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. హుక్కా నిషేధం బిల్లుపై సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు క్లోజ్ అవ్వనున్నాయి. హుక్కా నిషేధం వెంటనే అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఉత్పత్తులను కూడా అమ్మటం, కొనటం నేరంగా పరిగణించబడుతుంది. నాలుగోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక కీలక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది.తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేధించే సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హుక్కా సెంటర్లపై



నిషేదం అవసరమని అన్నారు. యువత ధూమపానానికి వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. పొగకంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. అంతకు ముందు దివగంత సభ్యులకు శాసనసభలో సంతాపం తెలిపారు. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనే హుక్కా నిషేధంపై నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ప్రకటించలేదు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం.. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత బానిసలుగా మారిపోతారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా నిషేధం విధిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. హుక్కా నిషేధంపై బిల్లును సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఒకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు మూతపడనున్నాయి. హుక్కా నిషేధం అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఎలాంటి ఉత్పత్తులను అమ్మటం, కొనటం నేరం. సిగరెట్, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, వినియోగానికి సంబంధించి యాడ్స్.. అంటే ప్రకటనలను కూడా తెలంగాణ రాష్ట్రంలో నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టగా ఎలాంటి చర్చ లేకుండా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించినందుకు తోటి సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. యువత ధూమపానానికి దూరంగా ఉండాలని ఇందుకు దూమపానం, పొగాకు సంబంధించి ఎలాంటి యాడ్స్ ను ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో సోమవారం హుక్కా సెంటర్లపై నిషేదం విధిస్తూ బిల్లును ఆమోదించారు. పొగ కంటే హుక్కా మరింత హానికరమని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

## వైసీపీ ఇన్‌ఛార్జ్‌ల మార్పు..?

**మొదటిపేజీ తరువాయి**

అలాగే ఇప్పటికే ఇన్ ఛార్జ్ లను మార్చిన చోట పరిస్థితులను కూడా సమీక్షిస్తున్నారు. ఇదే క్రమంలో కృష్ణాజిల్లాకు చెందిన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ ఇవాళ సీఎం జగన్ ను కలిశారు. దీంతో ఈసారి మార్పులు చేర్పుల్లో వీరు ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. అలాగే రాష్ట్రంలో పలు ఎంపీ సీట్లలోనూ మార్పులు చేర్పులు చేయాల్సి ఉంది. ఇప్పటికే వరుసగా వెలువడిన జాబితాల్లో ఉన్న ఎంపీలు పార్టీకి వరుసగా రాజీనామాలు చేసి ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్న పరిస్థితుల్లో ఈ ప్రక్రియ కాస్త ఆగింది. ఇప్పుడు తిరిగి సదరు ఎంపీల స్థానాల్లో కొత్తవారికి అవకాశం ఇచ్చేందుకు జగన్ కసరత్తు ప్రారంభించారు. ఇందులో నంద్యాలతో పాటు పలు సీట్లు ఉన్నాయి. దీంతో ఈసారి విడుదల చేయబోయే జాబితాలో నంద్యాల, గుంటూరుతో పాటు పలు స్థానాలు ఉండొచ్చని తెలుస్తోంది.

## కృష్ణా నది ప్రాజెక్టుల వివాదంలో షర్మిల మద్దతెవరికి..!?

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించిన అంశం వివాదంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించటాన్ని తప్పు బడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమానికి సిద్దమయ్యారు. మంగళవారం నల్గొండ వేదికగా భారీ సభకు నిర్ణయించారు. దీంతో, రేవంత్ ప్రభుత్వం అప్రమత్తం అయింది. నాడు కేసీఆర్ ఏపీలోని జగన్ ప్రభుత్వానికి మేలు చేసేందుకు తెలంగాణకు నష్టం చేసేలా నిర్ణయాలు తీసుకుందని ఆరోపిస్తోంది. దీనికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తోంది. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ అసెంబ్లీలో తీర్మానం ప్రతిపాదించింది. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్నారని కేసీఆర్ ను టార్గెట్ చేసింది. ఇప్పుడు రెండు ప్రభుత్వాలు అంగీకరించిన కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణ కేంద్రానికి అప్పగించబోమని తీర్మానం చేసింది. ఇప్పుడు దీని పైన ఏపీ ప్రభుత్వం స్పందించే అవకాశం ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున సాగర్ పైన ఏపీ పోలీసులు రావటం పైన రాజకీయంగా విమర్శలు వచ్చాయి. ఆ తరువాత కేంద్రం సీఆర్పీఎఫ్ బలగాలను దించి ఏపీ పోలీసులను వెనక్కు పంపింది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందనే ప్రచారాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. నాడు ముఖ్యమంత్రులుగా కేసీఆర్ – జగన్ మధ్య జరిగిన ఒప్పందాలను సభలో వివరించారు. షర్మిల వైఖరి ఏంటి : ఇక, వైఎస్సార్టీపీ అధినేత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రయోజనాల కోసం తాను పోరాటం చేస్తానని షర్మిల ప్రకటించారు. ఇప్పుడు షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వాదనల మేరకు ఏపీకి మేలు జరిగేలా జగన్ వ్యవహరించారని..అందుకు కేసీఆర్ సహకరించారని విమర్శిస్తున్నారు. ఇక, ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న వాదనతో ఏకీభవిస్తారా .. ఏపీ ప్రయోజనాలకు అనుగుణంగా స్పందిస్తారా అనేది కీలకంగా మారుతోంది. అటు సొంత పార్టీ ప్రభుత్వం..ఇటు రాష్ట్ర ప్రయోజనాలు అంశంలో షర్మిల ఏ రకంగా రియాక్ట్ అవుతారనేది సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది.

నినాదం



# కృష్ణాపై విజయం సాధించాం

**కెటిఆర్ ట్విట్టర్ ఆనందం**

హైదరాబాద్ :
కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న వేళ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన 'ఛలో నల్గొండ ఎఫెక్ట్!' కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు. కృష్ణ నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా రేపు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్ట బోతోందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తీర్మానాన్ని ప్రవేశపెట్టనుందని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ ట్వీట్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫొటోని కేటీఆర్ జోడిరచారు.

# బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

**వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరు**

**బిజెపి కార్యదర్శి బండి సంజయ్ వెల్లడి**

కరీంనగర్ :
తమకు ఎవరితోనూ పొత్తులు ఉండవని పొత్తులపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన అన్నారు. బిఆర్ఎస్తోఓ పొత్తులతో కలసి వెళతారన్న ప్రచారం జోరుగా సాగుతున్న వేళ ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని.. బీజేపీతో పొత్తు ఉంటుందని బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే మూర్ఖత్వపు పార్టీ తమది కాదన్నారు. ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పుకునే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణలో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ది మూడో స్థానమేనని, మూడో స్థానానికి వెళ్లే పార్టీతో పది స్థానాలు గెలిచే బీజేపీ పొత్తు పెట్టుకుంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త డ్రామాలు ఆడుతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇదిలావుంటే రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం పవర్ ఫుల్ గా మారనుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. అయోధ్య శ్రీ రామ మందిరానికి ఎంతో మంది భక్తులు సహాయ సహకారాలు అందించారు.. అదేవిధంగా ఈ మార్కండేయ గుడికి కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారిని ఎంపీ బండి సంజయ్ దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, పద్మశాలి సంఘం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల పద్మశాలి నాయకుల ఆధ్వర్యం లో శ్రీ మార్కండేయ స్వామివారి ఉత్సవాలు, శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు అందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. గుడి నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తానన్నారు ఎంపీ బండి సంజయ్.

# తెలంగాణ ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖల్లో భారీగా బదిలీలు

హైదరాబాద్ :
తెలంగాణలో ఎన్నికల బదిలీలు కొనసాగుతున్నాయి. ఆబ్కారీ శాఖలో 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు ఉప కమిషనర్లు, 9 మంది సహాయ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆబ్కారీశాఖనూ బదిలీల జాబితాలో చేర్చారు. దీంతో గడిచిన నాలుగేళ్ల కాలంలో మూడేళ్లుగా ఒకే రెవెన్యూ జిల్లాలో పనిచేస్తున్న వారికి ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా స్థానచలనం కల్పించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖలో 105 మంది జడ్పీ సీఈవోలు, డిప్యూటీ సీఈవోలు, డీపీవోలు, డీఆర్డీవోలు బదిలీ అయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో 395 మంది ఎంపీడీవోలు, 132 మంది తహసీల్దార్లు, 33 మంది నాయబ్ తహసీల్దార్లు బదిలీ అయిన సంగతి తెలిసిందే.

# 'ఏఐ వాయిస్ రోబోకాల్స్'పై అమెరికా నిషేధం

**ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ వెల్లడి**

వాషింగ్టన్ :
అగ్రరాజ్యం అమెరికా లో ఇటీవల 'డీప్‌ఫేక్' కలకలం సృష్టించింది. ఏకంగా అధ్యక్షుడు జో బైడెన్ వాయిస్‌ను అనుకరించేలా కొందరు మోసగాళ్లు ఏఐ-ఆధారిత ఫోన్‌కాల్స్ ను సృష్టించి తప్పుడు ప్రచారానికి తెర తీశారు. దీంతో అప్రమత్తమైన అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. 'ఏఐ- ఆధారిత వాయిస్ రోబోకాల్స్'పై నిషేధం విధించింది. ఈమేరకు ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ ఓ ప్రకటనలో వెల్లడిరచింది. ''కొంతమంది నేరగాళ్లు కృత్రిమమేధ సాంకేతికతను ఉపయోగించి నకిలీ వాయిస్ రోబోకాల్స్‌ను సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం, సెలబ్రిటీలను ఇమిటేట్ చేసి తప్పుడు సమాచార వ్యాప్తికి పాల్పడుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఆడియో, వీడియో కాల్స్‌ను సృష్టించినా.. ఇప్పుడు ఉన్న అధునాతన సాంకేతికతతో ఈ నకిలీలను గుర్తించడం కష్టంగా మారింది. ప్రస్తుత ఎన్నికల సీజన్‌లో ఇలాంటి ఫేక్ రోబోకాల్స్ కొత్త ముప్పును తెచ్చిపెడుతున్నాయి'' అని ఎఫ్‌సీసీ కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు. అందుకే ఇలాంటి ఏఐ ఆధారిత రోబోకాల్స్‌పై నిషేధం విధిస్తున్నామని, తక్షణమే ఈ ఆంక్షలు అమల్లోకి వస్తాయని వెల్లడిరచారు. కంపెనీలు వీటిని సృష్టించినా, ప్రసారం చేసినా భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఇటీవల బైడెన్‌ను అనుకరిస్తూ నకిలీ రోబోకాల్స్ వైరల్ అయిన విషయం తెలిసిందే. న్యూ హ్యాంప్‌షైర్‌లో జరిగిన డెమోక్రాట్ ప్రైమరీ ఎన్నికల సమయంలో ఇవి వెలుగులోకి వచ్చాయి. ఆ ఎన్నికల్లో ప్రజలు తనకు ఓటు వేయొద్దని బైడెన్ చెప్పినట్లు అందులో ఉండటం కలకలం సృష్టించింది. దీనిపై కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు చేపట్టారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ సందర్శన..

# భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ, ఎస్పీ



**హైదరాబాద్, నినాదం న్యూస్:**

ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు రోడ్డు మార్గంలో రానుండటంతో భద్రతా పరమైన ఏర్పాట్లను ఐజీ శ్రీనివాస్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. మేడారం మహాజాతరకు కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెనతో పాటు పలిమెల వైపు నుంచి భక్తులు వాహనాల్లో వెళ్లే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుతం మహదేవపూర్ సర్కిల్లో విధుల్లో ఉన్న ఎస్సై, సీఐలు ఇద్దరు ఇటీవలే బదిలీపై రాగా ఏర్పాట్లలో గతంలో అనుభవం ఉన్న అప్పటి పోలీసు అధికారులను పిలిపించి తగిన ఏర్పాట్లు చేయిస్తున్నారు. బ్యారేజీ వంతెన, గోదావరి నదిలోకి మహారాష్ట్ర వైపు నుంచి వెళ్లే మార్గంలో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, డీపీవో ఆశాలత, జడ్పీ సఈవో జయలక్ష్మి, డీఎల్పీవో సుధీర్ కుమార్, డీఎంహెచ్వి, సీపీవో శామ్యూల్ డీపీఆర్వో శ్రీధర్, అడిషనల్ ఎస్పీ, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రవీంద్రనాథ్, డీఎస్పీ రామ్మోహన్రెడ్డి, సీఐ రాజేశ్వర్రావు. ఎస్సై ప్రసాద్వాటు ఆర్అండ్బి, ఇరిగేషన్ అధికారులు, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

**కేంద్రాన్ని నిలదీయలేక పోతున్న జగన్**

**అభివృద్ధి పక్కకు పోయిందన్న సిపిఎం**

విజయవాడ :
టిడిపి,జనసేనతో పాటు కమ్యూనిస్టులు కూడా అమరావతి, విశాఖ స్టీల్ తదితర విషయాలపై గట్టిగానే పోరాడుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులు కొంత వీధిపోరాటాలు ఎక్కువగానే చేస్తున్నారు. ఉద్యోగుల ఆందోళనలకు మద్దతు ఇవ్వటం ద్వారా సమస్యను బాగాను హైలెట్ చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అరచేతిలో వైకుంఠం చూపించారు. వాస్తవం లో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమైంది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్య ప్రజల ఆదాయాలు కుంచించుకుపోతున్నాయి. ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించటంలో జన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని సిపిఎం నేత వి.శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. అప్పులు చేయడం పంచి పెట్టడం అన్నరీతిలో పాలన సాగుతోంది. దీనిని ఎప్పటికప్పుడు కమ్యూనిస్టులు గట్టిగానే విమర్శిస్తున్నాయి. అమరావతి, విశాఖ స్టీల్, కృష్ణపట్నం తదితర అంశాల్లో పెరుగుతున్న ప్రజా ఉద్యమాలు ఆటంకంగా మారుతున్నాయి. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం, విద్యార్థుల పోరాటాలు, మహిళ, దళిత, ఆదివాసీ ఉద్యమాలు, తాజా ఉద్యోగుల ఆందోళన ఇవన్నీ అందులో భాగమే. సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం ఆందోళనలను నిరంకుశంగా అణచటానికి ప్రయత్నం చేస్తున్నదని వి.శ్రీనివాస రావు అన్నారు. నష్టపోతున్న శ్రామికుల పక్షాన కమ్యూనిస్టులు, కార్మిక తదితర ప్రజాతంత్ర సంఘాలు నిలబడి పోరాడుతున్నాయి. ప్రజల మధ్య ఐక్యత కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. వారిని చీల్చి ప్రజా ఉద్యమాలను బలహీన పర్చటానికి పాలక వర్గాలు కుట్ర పన్నుతున్నాయి. అందుకు కులం, మతం, ప్రాంతం లాంటి ఏ ఒక్క అంశాన్ని అధికార పార్టీ వదలటం లేదు. ఎపి కూడా అదానీ, అంబానీలకు స్థావరంగా మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమైపోయింది. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడానికి ఎర్రజెండాలపై అక్కసు వెళ్లగక్కారని సిపిఎం ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస రావు మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం చేసినా పోరాడలేని అశక్తతలో సిఎం జగన్ ఉన్నారని మండిపడ్డారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతు న్నాయి. 2019 ఎన్నికల తరువాత బిజెపి ద్రోహంపై ఒక్కసారి కూడా నోరు విప్పని జగన్ మోహన్ రెడ్డి పనిగట్టుకొని కమ్యూనిస్టులపై దాడికి దిగారని అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు సంస్కరణలు తీసుకు వస్తే, అవే విధానాలను మరో పేరుతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఇద్దరూ తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారని చెప్పారు. రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసినా ప్రశ్నించటం లేదు. అందుకే కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేస్తుంటే అధికార వైసిపికి కంటగింపుగా వుందన్నారు.

# హేమంత్‌కు మరోసారి ఈడీ కస్టడీ పొడిగింపు

జార్కండ్ :
జార్కండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు మరోసారి ఈడీ కస్టడీ కోర్టు పొడిగించింది. ఇప్పటికే రెండు సార్లు ఈడీ కస్టడీకి ఇచ్చింది. దాదాపు 10 రోజులుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో హేమంత్‌ను విచారిస్తున్నారు. మరోసారి ఈడీ కస్టడీని కోరగా కోర్టు మూడు రోజుల పాటు అనుమతించింది. మనీలాండరింగ్ కేసులో జనవరి 31న హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అటు తర్వాత రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం తలెత్తకుండా తన వారసుడిగా చంపయ్ సోరెన్‌ను ముఖ్యమంత్రిగా నిలబెట్టారు. అనంతరం జరిగిన బలపరీక్షలో కూడా చంపయ్ విజయం సాధించారు. ఇదిలా ఉంటే ఈడీకి వ్యతిరేకంగా హేమంత్ సోరెన్ వేసిన పిటిషన్ విచారణ ఈనెల 27కి హైకోర్టు వాయిదా వేసింది. ఆరోజు హేమంత్ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించనుంది. తాను ఏ తప్పు చేయలేదని.. నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఇటీవల హేమంత్ సోరెన్%ాా% బీజేపీకి సవాల్ విసిరారు. ఈడీ తనను అన్యాయంగా అరెస్ట్ చేసిందని హేమంత్ ఆరోపించారు.

# మనీష్ సిసోడియాకు 3 రోజుల పాటు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ:
లిక్కర్ స్కామ్‌లో జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట లభించింది. తన మేనకోడలు వివాహానికి హాజరయ్యేందుకు ఢల్లీకోర్టు సోమవారం మనీష్ సిసోడియాకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. లక్నోలో జరిగే తన మేనకోడలి వివాహానికి హాజరయ్యేందుకు సిసోడియా ఫిబ్రవరి 12-16 మధ్య మధ్యంతర బెయిల్‌ను కోరారు. సీబీఐ, ఈడీ విచారిస్తున్న అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు సిసోడియాకు ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు.ఢల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి బెయిల్‌ను సీబీఐ తరపు న్యాయవాది వ్యతిరేకించారు. మనీష్ సిసోడియా శక్తివంతమైన నాయకుడని, సాక్ష్యాలను తారుమారు చేస్తారని కోర్టులో వాదించారు. వధూవరులు మాత్రమే తమ వివాహానికి ఐదు రోజుల సెలవు కోరవచ్చని సీబీఐ వాదించింది. అందుకే ఒకరోజు మాత్రమే అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టును అభ్యర్థించింది. ఇరు వైపుల వాదనలు విన్న కోర్టు.. మనీష్ సిసోడియాకు మూడు రోజుల పాటు అనుమతి ఇచ్చింది.వివాహ వేడుకకు పోలీసు అధికారులు హాజరుకావడానికి సిసోడియా తరపు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. దీనికి, సిసోడియా తన న్యాయవాది ద్వారా.. ''నాతో పోలీసులను పంపడం ద్వారా నా కుటుంబాన్ని అవమానపరచవద్దు'' అని బదులిచ్చారు.

# కేసీఆర్ ముక్కు నేలకు రాయాలి

**అసలు ఏ మొఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నారు**

**హరీష్ రావుపై మంత్రి కోమటిరెడ్డి ఫైర్**

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు మధ్య మాటల యుద్ధం నువ్వా నేనా అన్నట్లు సాగింది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ప్రాజెక్టులు అప్పగింతపై సోమవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ముందుగా తెలంగాణ నీటి పారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టుల గురించి, కేఆర్ఎంబీకి వాటి అప్పగింతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంత్రి పీపీటీ అయ్యాక స్పీకర్ హరీష్ రావుకు సమయం ఇచ్చారు. హరీష్ రావు మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ పూర్తి అవాస్తవాలతో పీపీటీ ఇచ్చారన్నారు. వాస్తవాలు చెప్పాలని అన్నారు.నిజాలు చెప్పేందుకు తమకు కూడా పీపీటీ అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. స్పీకర్ అందుకు సుముఖత చూపించకపోవడం దురదృష్టకరం అని హరీష్ రావు వాపోయారు. మంగళవారం(ఫిబ్రవరి 13) రోజు తాము నల్గొండలో సభ పెడ్తున్నామనే మంత్రి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం లేదనే ప్రకటన చేశారన్నారు. ఇది తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ విజయమని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఆ తర్వాత మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హరీష్‌కు చుక్కలు చూపించారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు.

# నేడు అధికార కాంగ్రెస్ నేతల కాళేశ్వరం సందర్శన

**అక్రమాలను బయటపెట్టడమే లక్ష్యంగా యాత్ర**

**వేలకోట్లు నీటి పాలయ్యాయని నేతల ఆరోపణ**

హైదరాబాద్ :
కాళేశ్వరంప్రాజెక్ట్ లోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా పరిశీలించనున్నారు. దాదాపు 80 మంది ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి ఆయన మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ వద్దకు రానున్నారు. బ్యారేజీలో నిర్మాణ లోపాలు, కుంగుబాటుకు కారణాలను అధికారులు ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున రావడంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో మరింత అప్రమత్త మయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోభాగంగా నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ దెబ్బతిన్న ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. మంగళ వారం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు కలిసి ఆయన స్వయంగా బ్యారేజీని పరిశీలించనున్నారు. ప్రజల సమక్షంలోనే అధికారులు బ్యారేజీ దెబ్బతినడానికి కారణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడిరచనున్నారు. శాసనసభలో నీటిపారుదలశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన ప్రభుత్వం... అందులో మేడిగడ్డ లోపాలను ప్రత్యేకంగా ఎత్తిచూపింది. నీటిపారుదల శాఖలో అవినీతి, అక్రమాలపై చర్చించనుంది.సభలో తాము చెప్పినవన్నీ నిజాలే అని నిరూపించేందుకే ఎమ్మెల్యేల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ సందర్శించనున్నారు. కేవలం పేపర్ పై మాటలు చెప్పడం కాదని....తాము చేసిన ఆరోపణలను రుజువులతో సహా నిరూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గత సమావేశాల్లోనే సవాల్ విసిరారు. నీటిపారుదలశాఖపై జరిగే చర్చలో ప్రతిపక్షనేత కేసీఆర్ సైతం పాల్గొనాలని రేవంత్ రెడ్డి కోరారు. మేడిగడ్డ సందర్శనకు కేసీఆర్ తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా రావాలని ఆయన రేవంత్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా మేడిగడ్డ సందర్శనకు రానుండటంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. సరిహద్దు ప్రాంతం చత్తీస్ ఘడ్ లో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉండటంతో మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చే మార్గంలో కల్వర్టులు, రహదారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటిస్తుండటంతో పె, `దదెఎత్తున అభిమానులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. స్పెషల్ పోలీసులు అటవీప్రాంతంలోని గ్రామాలను జల్లెడపడుతున్నారు. మేడిగడ్డ సందర్శన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రజా పాలన పేరిట సీఎం రేవంత్ రెడ్డి వారితో నేరుగా ముఖాముఖి నిర్వహించనున్నారు. కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఇప్పటికే విమర్శలు వచ్చాయి. అదంతా మేడిపండు చందంగా మారిందని తేలింది. కమిషన్ల కోసం నిర్మించారి కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రాజెక్ట్ లో భారీ లోపాలు బయటపడ్డాయి. అయితే వాటిని భూతద్దంలో చూపి ప్రజలను భయపెడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడ్డారు. కనీసం ఇప్పటి వరకు టెక్నికల్ ఎంక్వైరీ కమిటీ ఎందుకు వేయలేదని వారు ప్రశ్నించారు. కేవలం ప్రాథమిక విచారణ ఆధారంగానే ప్రాజెక్టుపై రాజకీయం చేస్తూ దీన్ని పక్కన పెట్టే కుట్రలకు ప్రభుత్వం తెరలేపిందని ఆరోపించారు. కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 13న నల్గొండలో బీఆర్ ఎస్ బహిరంగ సభ ఏర్పాటు చేసిన రోజే..కావాలని సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డపై దండయాత్రకు వెళ్తున్నారని వారు ఆరోపించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాభవన్‌లో ఆదివారం ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అసెంబ్లీలో ఇరిగేషన్‌పై శ్వేతపత్రం విడుదల నేపథ్యంలో ప్రజా ప్రతినిధుల సమావేశం ప్రత్యేకత సంతరించుకుంది. కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ దాదాపు గంటకుపైగా జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఉమ్మడి రాష్ట్రానికి కృష్ణ జలాల్లో వాటా శాతం ఎంత.. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ వాటా శాతం ఎంత ఉంది. గూగుల్ మ్యాప్ ద్వారా కృష్ణ పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల వివరాలను అధికారులు, మంత్రి ఉత్తమ్ వివరించారు. తెలంగాణలో కృష్ణ పరివాహక ప్రాంతం 68 శాతం ఉన్నా, రాష్ట్ర విభజన తర్వాత కేవలం 33 శాతం నీటి వాటాకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎలా ఒప్పందం చేసుకుంది. శ్రీశైలం నుంచి గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులను గూగుల్ మ్యాప్ ద్వారా మంత్రి ఉత్తమ్ వివరించారు.



## సంపాదకీయం

# విభజన సమస్యలకు చెల్లుచీటి !

ఎన్నికలకు మరెంతో సమయం లేదు. గత పదేళ్లుగా విబజన హామీలు గాలికి పోయాయి. ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం అభివృద్ధి పనులను ప్రారంభించినా పరిస్థితి వేరుగా ఉండేది. తెలంగాణతో పోలిస్తే ఎపి ఓ రకంగా బాగా నష్టపోయింది. అక్కడ పదేళ్లుగా ఇద్దు ముఖ్యమంత్రులు మారినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. కేంద్రాన్ని నిలదీసే స్థితిలో వైఎస్ జగన్ లేరు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన షర్మిల విభజన హామీలపై గట్టిగానే నిలదీస్తున్నారు. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాలకు కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తే సింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి బిజెపి వద్ద ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయడంలేదు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగించుకునే ప్రయత్నం చేస్తోంది. నీటి వాటాలను సమంగా పంచితే వివాదాలు రావు. ఈ విషయంలో కూడా కేంద్రం పెద్దన్న పాత్ర పోషిండం లేదు. అలాగే విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఎన్నికల ముందు అయినా విబజన సమస్యలపై ఇరు రాష్ట్రాల నేతలు పోరాడాలి. ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరడంలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించడంలేదు. అక్కడ వైసిపిని, ఇక్కడ కాంగ్రెస్‌ను విమర్శించడంలో స్థానిక బిజెపి నేతలు బిజీగా ఉన్నారు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఎపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. దీనికి తోడు ఎపిలో ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేస్తే.. అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరించిందో అర్థం కావడం లేదు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడడంలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోలేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేసింది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతలు. మళ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి. మోడీని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ అగమ్య గోచరంగా మారింది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ధోరణి మారలేదు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి చేరుకునేలా చేశారు. తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశ విదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించే వారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగు తున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు. ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగం నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. ప్రధానమంత్రి సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నారనడానికి లేదు. రాష్ట్రాలను గౌరవిస్తున్నానని చెప్పుకోవడం మినహా వారిని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగిస్తుంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడూ ప్రయోగి స్తూనే ఉంటారు. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. అలాగే ఉభయ రాష్ట్రాల సమస్యలను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది.

## బహుముఖ ప్రజ్ఞాశాలి జీడిగుంట రామచంద్రమూర్తి



ప్రముఖ సినీ రచయిత, ప్రయోక్త, సాహితీవేత్త, కథలు, నాటకాలు, నాటికలు, నవలలు, సినిమా మాటల రచయిత జీడిగుంట రామచంద్ర హైదరాబాద్ రేడియో కేంద్రంలో 28 ఏళ్ల పాటు పనిచేసి పదవీ విరమణ చేశారు. హైదరాబాదు, ఆకాశ వాణిలో ప్రసారమైన 'కార్మికుల కార్యక్రమం'లో ఆయన బాలయ్యగా సుపరిచితులు. అందులోని చిన్నక్క, ఏకాంబరం, బాలయ్య పాత్రలు అప్పట్లో ఎంతో పాప్యులర్ అయ్యాయి. జీడి గుంట రామచంద్ర మూర్తి ప్రముఖ సాహితీవేత్త. రేడియో నాటకాలు రాయడం, వాటిల్లో నటించడంబీ కథలు, నాటికలు, నవలలు, సినిమాలకు సంభాషణలు, అనువాద వ్యాసాల రచన... ఇలా అన్నింట్లో తన కలానికున్న సత్తా చాటారు. 1940లో ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో జన్మించిన జీడిగుంట రామచంద్ర మూర్తి విద్యాభ్యాసం అనంతరం వరంగల్ సహకార బ్యాంకులో కొంతకాలం ఉద్యోగంచేశారు. ఆ తర్వాత కొన్నాళ్లపాటు విద్యాశాఖలో కూడా పనిచేశారు. 1971లో ఆకాశ వాణిలో ప్రయోక్తగా చేరి.. పూర్తిస్థాయి రేడియో కళాకారుడిగా కొనసాగారు. హంసగమన.. ఆయన రాసిన తొలి కథ. ఆ తర్వాత 400 కథలు, 40 నాటకాలు, 8 నవలలు రాశారు రేడియో, టెలివిజన్, సినిమాల ద్వారా ఆయన రచనలు ప్రాచుర్యం పొందాయి. ఆయన ప్రముఖ తెలుగు రచయిత. ఆయన ఆలిండియా రేడియో, హైదరాబాదు కేంద్రంలో 28 సంవత్సరాల పాటు తన సేవలనందించారు. కేవలం రచనపై ఉన్న ఆసక్తితోనే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో ప్రభుత్వ ఉద్యోగం వదులుకుని ఆకాశ వాణిలో అడుగుపెట్టి పదవీ విరమణ వరకు అందులోనే ఉండి పోయారాయన.. ఆయన "కుటుంబ నియంత్రణ" విభాగంలో స్క్రిప్ట్ రచయితగా, తర్వాత "నాటక విభాగం"లో కార్యక్రమ నిర్వహణాధికారిగా పనిచేశారు. అప్పుడే దాదాపు 40 నాటికల్ని, నాటకాల్ని రాసి ప్రసారం చేశారు. అలాగే ప్రయోక్తగా మల్లాది వెంకట కృష్ణమూర్తి (మందాకిని), ముదిగొండ శివప్రసాద్ (అనుభవ మంటపం), వాసిరెడ్డి సీతాదేవి (ఉరితాడు), యండమూరి వీరేంద్రనాథ్ (నిశ్శబ్దం నీకూ నాకూ మధ్య) లాంటి ప్రముఖ రచయితల నవలలను రేడియో నాటకాలుగా ప్రసారం చేశారాయన. రేడియోలో ఆదివారాల్లో వచ్చే "కార్మికుల కార్యక్రమం"లో "బాలయ్య"గా ఆయన పాత్ర పోషించారు. చిన్నక్క, ఏకాంబరం పాత్రలతో పాటు బాలయ్యగా శ్రోతలు ఆయనను ఆదరించారు. సుమారు నాలుగేళ్లు ఈ కార్మికుల కార్యక్రమాన్ని నిర్వహించి రికార్డు సృష్టించారు. ఆయన ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించిన అమెరికా అబ్బాయి సినిమాకు కథ రాసారు. దుక్కి పాటికి రేడియో వాళ్లంటే ఎంతో అభిమానం. ఆ చిత్రానికి ప్రముఖ రేడియో ఆర్టిస్ట్ ఎర్రమనేని చంద్ర మౌళి మాటలు రాశారు. తర్వాత ఈ ప్రశ్నకు బదులేది, పెళ్లిళ్లోయ్ పెళ్లిళ్లు అనే సినిమాలకు సంభాషణలు రాశారు. మరో మాయాబజార్, అమృత కలశం చిత్రాలకు సహ రచయితగా వ్యవహరించారు. టెలివిజన్ లో బాగా ప్రేక్షకాదరణ పొందిన 'మనోయజ్ఞం' సీరియల్‌కు 40 ఎపిసోడ్లకు స్క్రిప్ట్ రాశారు. నిన్నటి కొడుకు కథలు, అశ్రు ఘోష (నాటకం)– 2004 తెలుగు విశ్వ విద్యాలయ సాహితీ అవార్డు లభించింది. ప్రేమకు మిగిలింది, గోదానం, అమూల్యం, నిన్నటి కొడుకు, అమ్మకో ముద్దు, కథలు, వెండితెర సాక్షిగా, గుడిలో పువ్వు ఆయన ప్రముఖ రచనలు. ఆయనకు ముగ్గురు కొడుకులు. ఇద్దరు కొడుకులు అమెరికాలో ఉంటారు. రెండో కుమారుడు జీడిగుంట శ్రీధర్ టీవీ సీరియళ్లలో నటుడు. అలాగే వెండితెరపై వర్ధమాన నటుడు వరుణ్ సందేశ్ ఆయన పెద్ద కుమారుడు విజయ సారథి కుమారుడు. మనుమరాలు వీణా సాహితి కూడా పాటల రచయిత్రి. ఆమె అలా మొదలైంది సినిమాలో పాటలను వ్రాసారు. చాట్ల శ్రీరాములు నెలకొల్పిన "ప్రతిభా పురస్కారం" 2015 సంవత్సరానికి గానూ లభించింది. 2015 మన్మథ నామ సంవత్సర కళారత్న పురస్కారాన్ని "సాహిత్యం" విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేసింది. సారా నిషేధ ఉద్యమంపై రచించిన 'పరివర్తన'కు ఉత్తమ రచయితగా నంది అవార్డు, 'ఊర్మిళ–ఉగాది రచనల పోటీ'కు ద్వితీయ ఉత్తమ రచయితగా నంది అవార్డు, దూరదర్శన్‌లో ప్రసారమైన 'పునరపి' సీరియల్‌కు ఉత్తమ టెలిఫిల్మ్ రచయితగా నంది అవార్డు, 'భర్తృహరి సుభాషిత కథలు' లఘుచిత్రాలకు ఉత్తమ కథా రచయితగా నంది అవార్డు, "గుండెపోటు" అనే కథకు 2007 సంవత్సర సోమేపల్లి సాహితీ పురస్కారం అందుకున్నారు. 2020లో కారోనా కాటుకు బలై నవంబర్ 10న ఈ లోకాన్ని విడిచి వెళ్లారు.


# ప్రపంచ రేడియో దినోత్సవం



ప్రపంచ రేడియో దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న నిర్వహించ బడుతుంది. రేడియో మాధ్యమ ప్రాధాన్యతను తెలియ జేయడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1946, ఫిబ్రవరి 13న ఐక్యరాజ్యసమితి రేడియో ప్రారంభించబడింది కాబట్టి, ఆ సందర్భంగా ప్రతిఏటా ఫిబ్రవరి 13న ఈ దినోత్సవం జరుపుకునేలా జనరల్ కాన్ఫరెన్స్ 36వ సెషన్‌లో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ప్రకటించాలని బోర్డు యునెస్కోకు సిఫారసు చేసింది. ప్రపంచ రేడియో దినోత్సవాన్ని 2011 నవంబరులో యునెస్కోలోని అన్ని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ప్రకటించాయి. రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధ నాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వ ర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. ఒకరోజు అర్ధరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే. వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %ూూ% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు. మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం (%ఎతీఝు ఝర్అఅస్త్ర ఛ్ఆశీఅ%) పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి.సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిష్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచములోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ ఆధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోను సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతోంది. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశ వ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92%, మొత్తం జనాభాలో 99.19%కి చేరు కుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగు తున్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# కొత్త ఢిల్లీ నగరం దేశ రాజధానిగా ప్రారంభించబడిన దినం



అది భారత దేశపు రాజధాని. వివిధ పాలకుల ఎలుబడులలో మహోన్నత వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలిచిన ఢిల్లీ నగరమది. భారతీయ ప్రాచీన సభ్యతా సంస్కృతులకు, సాంప్రదాయాలకు, వారసత్వాలకు, ఆచార వ్యవహారాలకు విభిన్న జాతులకు, మతాలకు, కులాలకు వేలాది సంవత్సరాల సాక్షీభూతంగా నిలిచి ఉంది. సహస్రాబ్దుల కాలగమనంలో ఎన్నో ఉత్థాన పతనాలను అనుభవించింది. 42.7 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగిన ప్రస్తుత క్రొత్త ఢిల్లీ, మెట్రోపాలిత ప్రాంతంలో, భారత ప్రభుత్వ కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉంది. యునైటెడ్ కింగ్ డంకు చెందిన వాస్తు నిపుణులు తయారు చేసిన నిర్మాణ నమూనా అధారంగా రూపొందించిన కొత్త ఢిల్లీ 1931 ఫిబ్రవరి 13న దేశ రాజధానిగా ప్రారంభించ బడింది. కొత్త ఢిల్లీ పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకుంటే. ఢిల్లీ కేంద్రంగా ఎన్నో వేల సంవత్సరాల చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు వెలిశాయి, పతన మైనాయి. మహా భారతంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థం అని ఈ నగరాన్ని ప్రస్తావించారు. 19వ శతాబ్దారంభం వరకు "ఇందర్‌పాత్" అనే గ్రామం ఇక్కడ ఉండేది. బ్రిటిష్‌వారి క్రొత్త రాజధాని నిర్మాణంలో ఆ గ్రామం కనుమరుగు అయింది. క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటి రంగువేసిన కూజాలు త్రవ్వకాలలో వెలుగు చూశాయి. పురావస్తు పరిశోధనా సంస్థ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) వారి అంచనాల ప్రకారం వేల సంవత్సరాలలో నిర్మించిన చారిత్రిక కట్టడాలు 60,000 పైగా ఢిల్లీలో ఉన్నాయి. ఇటీవలి చరిత్ర లోనే "ఏడు సామ్రాజ్యాల రాజధాని"గా ఢిల్లీని వర్ణిస్తారు. గంగా – యమునా మైదానానికి... ఆరావళీ – వింధ్య పర్వత శ్రేణులకు మధ్య ప్రాంతంలో క్రొత్త ఢిల్లీ, యమునా నదికి పశ్చిమ భాగాన ఉన్నందున పురాతన కాలం నుండి ఢిల్లీ ప్రధాన వర్తక మార్గాలకు కూడలిగా ఉంది. ఆ సౌకర్యాల కారణంగానే అక్కడ విద్య, సంస్కృతి, రాజ్యాధికారాలు, వర్ధిల్లాయి. మౌర్యసామ్రాజ్యం కాలం నాటి (క్రీ.పూ. 300) ఆధారాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. అప్పటి నుండి ఢిల్లీ అవిచ్ఛిన్నంగా జనావాసంగా వర్ధిల్లింది. శ్రీనివాసపురి ప్రాంతంలో అశోకుని కాలంనాటి శాసనం 1966లో కనుగొన్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ రెండు అశోకుని కాలం నాటి శాసన స్తంభాలను ఢిల్లీకి తెచ్చాడు. కుతుబ్ మినార్ వద్ద ప్రసిద్ధి చెందిన ఉక్కు స్తంభం గుప్త వంశజుడు కుమార గుప్తుడు క్రీ.శ. 320–540 మధ్యకాలంలో తయారు చేయించ బడింది. దానిని 10వ శతాబ్దంలో ఢిల్లీకి తెచ్చారు. 1857 నుండి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత, ఢిల్లీ బ్రిటిష్‌వారి అధీనంలోకి వచ్చింది. అప్పుడు బ్రిటిషు వారు కలకత్తా నుండి రాజ్యం చేస్తున్నందు వలన ఢిల్లీ రాజధాని నగరం హోదాను కోల్పోయింది. మళ్ళీ 1911 లో కలకత్తా నుండి రాజధాని ఢిల్లీకి మార్చారు. ఎడ్విన్ లుట్యెన్స్ అనే భవన నిర్మాణ శిల్పి పాత నగరంలో కొంత భాగాన్ని పూర్తిగా కూలద్రోయించి క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేయించాడు. ఆంగ్లేయుల పాలనా కాలమందు డిసెంబరు 1911 వరకూ భారత రాజధాని కలకత్తా నగరం వుండేది. ఆ తరువాత రాజధాని ఢిల్లీకి మార్చ బడింది. కానీ ప్రాచీన కాలం నుండి ఢిల్లీ రాజకీయ కేంద్రముగా వుంటూ వస్తున్నది. ప్రత్యేకంగా మొఘల్ సామ్రాజ్య కాలం నుండి ముఖ్యంగా 1799 నుండి 1849 వరకూ ఢిల్లీ కేంద్రంగా వుంటూ వచ్చింది. 1900 ప్రారంభంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. కలకత్తా భారత్ కు ఈశాన్య దిశలోనూ, భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలకు చాలా దూరంగా వుండేది. ఈ కారణాన బ్రిటిష్ రాజ్ పరిపాలనా సౌలభ్యం కొరకు రాజధానిని ఢిల్లీకి మార్చడమే ఉత్తమమని భావించింది. చక్రవర్తి 5వ జార్జి, భారత రాజధాని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించాడు. షాజహాన్ చే నిర్మింపబడిన పాత ఢిల్లీకి దక్షిణాన క్రొత్త ఢిల్లీ ఉంది. క్రొత్త ఢిల్లీ ఏడు ప్రాచీన నగరాల ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలోనే "యంత్ర మందిరం" లేదా జంతర్ మంతర్, లోధీ గార్డెన్స్ మొదలగునవి ఉన్నాయి. కొత్త ఢిల్లీని బ్రిటిష్ వాస్తు శిల్పులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపొందించారు. కొత్త రాజధానిని 10 ఫిబ్రవరి 1931 న వైస్రాయ్ మరియు భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) బ్రిటిష్ రాజ్ కాలంలో, డిసెంబర్ 1911 వరకు భారత దేశానికి రాజధానిగా ఉంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి కలకత్తా జాతీయవాద ఉద్యమాలకు కేంద్రంగా మారింది. ఇది బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేత బెంగాల్ విభజనకు దారి తీసింది. ఇది కలకత్తాలో బ్రిటిష్ అధికారుల రాజకీయ హత్యలతో సహా భారీ రాజకీయ, మత పరమైన తిరుగు బాటును సృష్టించింది. ప్రజలలో వలస రాజ్యాల వ్యతిరేక భావాలు బ్రిటీష్ వస్తువులను పూర్తిగా బహిష్కరించ డానికి దారి తీశాయి. పరిస్థితులను గమనించి, వెంటనే రాజధానిని న్యూ ఢిల్లీకి మార్చింది. డిసెంబర్ 12, 1911 న, అప్పటి భారత చక్రవర్తి జార్జ్ %ఎ%, అయన భార్య క్వీన్ మేరీతో కలిసి బ్రిటిష్ రాజ్ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించారు. ఢిల్లీ కొత్త నగరాన్ని నిర్మించడానికి భూమిని, భూసేకరణ చట్టం 1894 కింద స్వాధీనం చేసుకున్నారు. 1912 లో మొదటిసారి ఢిల్లీ సందర్శించిన బ్రిటిష్ వాస్తు శిల్పులు ఎడ్విన్ లుటియెన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రణాళిక సిద్ధం చేశారు. కాంట్రాక్టు శోభా సింగ్‌కు ఇవ్వబడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రారంభమై...1931లో నగర నిర్మాణం పూర్తయిన తర్వాత 1931లో ఫిబ్రవరి 13న, లార్డ్ ఇర్విన్‌చే న్యూ ఢిల్లీ రాజధానిగా ప్రారంభించ బడింది. భారత స్వాతంత్ర్యం తరువాత, 1947 లో, కొద్దిపాటి స్వయం ప్రతిపత్తి నిచ్చి, భారత ప్రభుత్వంచే నియమించ బడ్డ ప్రధాన కమీషనర్ కు పరిపాలనాధికారాలు ఇవ్వ బడ్డాయి. 1956 లో ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటింప బడినది. అలాగే ప్రధాన కమీషనర్ స్థానే లెఫ్టినెంట్ గవర్నర్ ను నియమించారు. భారత రాజ్యాంగ (69వ సవరణ – 1991) ప్రకారం, పూర్వపు జాతీయ రాజధాని ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ద్వంద ప్రభుత్వ ( డయార్కీ) వ్యవస్థను పరిచయం చేశారు. ఈ వ్యవస్థలో ఎన్నికైన ప్రభుత్వానికి విశాలాధికారాలు ఇవ్వబడ్డాయి. లా–,–ఆర్డర్ అధికారాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ చేతులలో వుంటాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

### ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్లుగా ఆందోళనలు

విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్దమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి మూడేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం.... ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32 మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్ప నున్నట్లు పార్లమెంటు లో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్ లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళి కలు మొదల య్యాయి. 1971 జనవరి 20న ఇందిరా గాంధీ చేత కర్మాగారం యొక్క శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977 లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చు కున్నారు. రూ.3897.28 కోట్ల అంచనా తో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవ డానికి 20 ఏళు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరా గాంధీ చొరవ తోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ %ఁ% కో సమగ్ర నివేదిక సమర్పిం చింది. కోక్ ఓవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్థుల పట్టణానికి శంకు స్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ ఉండి విడివడి %=×చీూ% గా గుర్తింపు పొందినది. వైజాగ్ స్టీల్ గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశం లోని అత్యాధునిక మైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియ ట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించ బడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్త య్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభ మైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9 వేల కోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేక పోవడంతో ఇతర సంస్థలపై ఆధార పడటంతో 1998–2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం యొక్క ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలి యా, దక్షిణ అమెరికా దేశాలకు చేయ బడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎం. టి గా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం. టి కి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం, భారత దేశం, ఆసియా మైనర్ లలోనే అతి పెద్దది. సంవత్సరానికి 21 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగ మన కారణాల వల్ల 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం వల్ల ఏటా విశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చు చేస్తున్నది. టాటా స్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు... స్వీయ ముడి సరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణ లో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధార పడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవు తున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణ త్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. "విశాఖ ఉక్కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు" అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్ ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీ తో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జెఏసి) పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు.

నినాదం



# రైతుసంఘాల ఛలో ఢిల్లీ

### - అష్టదిగ్బంధనం చేసిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ:** రైతు సంఘాలు మరోసారి కదం తొక్కాయి. తమ డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం దేశ రాజధానిలో భారీ నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశాయి. దీంతో అప్రమత్తం అయిన ప్రభుత్వం ఢిల్లీని దిగ్బంధనం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ కూడా డైవర్ట్ చేశారు. రైతు సంఘాల నిరసన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రైతు సంఘాల నేతలు, రైతులు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు సింఘు, ఘజీపూర్, తిక్రీ సరిహద్దుల వద్ద బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. సరిహద్దులో గల రహదారిపై మేకులను అమర్చామని పోలీసులు తెలిపారు. బారికేడ్లు దాటి రావాలని చూసే వారి వాహనాల టైర్లు పంక్చర్ అవుతాయని స్పష్టం చేశారు. ఢిల్లీలోకి ప్రవేశించే సరిహద్దుల గుండా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 1000 నుంచి 1500 మంది పోలీసులు విధులు నిర్వహిస్తారు. బస్టాండ్, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, రహదారుల గుండా పోలీసులు విధుల్లో ఉంటారు. పంజాబ్ హర్యానా సరిహద్దులను ఇప్పటికే మూసివేశారు. ముందు జాగ్రత్త చర్యగా అంబాలా, కురుక్షేత్ర, కైతాల్, జింద్, హిసార్ జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బల్క్ మేసెజ్ సర్వీసులను నిలిపివేశారు. పంటకు కనీస మద్దతు ధర, గతంలో నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 8వ తేదీన కేంద్ర మంత్రుల బృందం తొలి విడత జరిపిన చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు.

# రాజస్థాన్‌లో ఘోర ఘటన

### ఉద్యోగాల ఆశచూపి అంగన్‌వాడీలపై సామూహిక అత్యాచారం

### మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్లపై కేసులు

జయపుర :
ఉద్యోగం ఆశ చూపించి 20మంది మహిళలపై ఇద్దరు అధికారులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటన రాజస్థాన్ లోని పాలి జిల్లా సిరోహిలో కేసు నమోదైంది. సిరోహి మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ మహేంద్ర మేవాడా, మాజీ కమిషనర్ మహేంద్ర చౌదరిపై గ్యాంగ్ రేప్ కేసు ఫిర్యాదు వచ్చింది. రెండు నెలల క్రితం అంగన్ వాడీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ పాలి జిల్లాకు చెందిన మహిళపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు డీవైఎస్పీ పరాస్ చౌదరికి ఫిర్యాదు చేసింది. తనతో పాటు మరో పది 15 మందికి ఓ చోట వసతి ఏర్పాటు చేసి, తినే ఆహారంలో మత్తు పదార్థాలు కలిపి ఇచ్చారని, తర్వాత చైర్మన్, కమిషనర్ వారిపై సామూహిక అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. వీడియోలు తీసి ఒక్కొక్కరూ రూ.5లక్షలు ఇవ్వాలని లేదంటే వీడియోలను వైరల్ చేస్తామంటూ ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తు?న్నారని బాధితురాలు చెప్పింది. వారితో అక్రమ సంబంధం పెట్టుకోవాలని బెదిరించారని, ఉద్యోగాల సాకుతో ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు తీసుకున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. సిరోహి మహిళా పోలీస్ స్టేషన్ కు గతంలో కూడా ఇలాంటి కేసు వచ్చింది. కానీ, అది తప్పు అని తేలింది. దీంతో దానిపై కూడా ఇప్పుడు కేసు ్గ, ల్ చేయాలని రాజస్థాన్ హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

# కెఆర్ఎంబిపై అసెంబ్లీలో తీర్మానం

## మేం మద్దతు ఇస్తామన్న కవిత


హైదరాబాద్ :
కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించబోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ నీటి హక్కులను వదులుకునే మనిషి కాదన్న సంగతి ప్రజలందరికీ తెలున్నారు. జలాల సాధన కోసమే తెలంగాణ ఉద్యమం చేశామని, కాబట్టి నీటి హక్కుల విషయంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీ పడబోదని తేల్చి చెప్పారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాజెక్టులను ధారాదత్తం చేసి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై లేనిపోని ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పచెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ శాసన సభ, మండలిలో తీర్మానం తీసుకరావాలని, తమ పాపాలను ప్రక్షాళన చేసుకోవాలని చెప్పారు. తెలంగాణ హక్కుల విషయంలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దత్తు ఉంటుందని స్పష్టం చేశారు.

# షీనాబోరా హత్య కేసు

### నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ

2015లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసుపై డాక్యుమెంటరీ తీస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఇంద్రాణీ ముఖర్జియా స్టోరీ: బరీడ్ ట్రూత్' అనే పేరుతో ఈ డాక్యుమెంటరీ రానుండగా.. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రీసెంట్‌గా విడుదల చేసింది చిత్రబృందం. ఇక ఫస్ట్ లుక్‌తోనే ఈ డాక్యుమెంటరీకి ఫుల్ పాపులారిటీ రాగా తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 2015లో షీనాబోరా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కన్నతల్లే కూతుర్ని చంపేసిన వైనం అందర్నీ విస్మయానికి గురి చేసింది. ఏప్రిల్, 2012 సంవత్సరంలో 24 ఏళ్ల షీనా బోరాను తల్లి ఇంద్రాణి ముఖర్జీ, ఆమె అప్పటి డ్రైవర్ శ్యాంవర్ రాయ్, ఆమె మాజీ భర్త సంజీవ్ ఖన్నాలతో కలిసి కారులో గొంతుకోసి చంపారు. ఆ తర్వాత రాయ్‌గఢ్ జిల్లాలోని అడవిలో ఆమె మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఇంద్రాణి ముఖర్జీ గత ఆరున్నర సంవత్సరాలుగా జైలులో ఉండి మే 2022 లో జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఇంద్రాణి ముఖర్జీ జీవితం ఆధారంగా ఈ డాక్యూమెంటరీ రానున్నట్లు తెలుస్తుంది.

# భారత మాజీ నౌకాధికారులకు విముక్తి



## భారత్‌కు అప్పగించిన ఖతార్ దౌత్యపరంగా విజయం సాధించిన మోడీ

**న్యూఢిల్లీ:**
ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనిమిది మంది భారత నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. 18 నెలలుగా వీరు అక్కడి జైల్లో ఉన్నారు. వీరికి విధించిన మరణ దండనను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చిన విషయం తెలిసిందే. తాజాగా దాని నుంచి కూడా విముక్తి కల్పించిన ఖతార్ భారత్‌కు అప్పగించారు. ఏడుగురు ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు. ఖతార్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. దహ్రా గ్లోబల్ కంపెనీలో పనిచేస్తూ ఖతార్‌లో అరెస్టయిన ఎనిమిది మంది భారతీయ పౌరులను విడుదల చేయడాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. ఏడుగురు ఇప్పటికే స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరి విడుదలకు వీలుగా 'ఎమిర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ ఖతార్' తీసుకున్న నిర్ణయాన్ని మేము అభినందిస్తున్నాం అని విదేశాంగ శాఖ సోమవారం ప్రకటన విడుదల చేసింది. గూఢచర్యం ఆరోపణల కింద ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతార్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేరదు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు మూడుసార్లు మాత్రమే విచారణ జరిపి మరణ శిక్షను ఖరారు చేసింది. దీన్ని రద్దు చేయించేందుకు భారత ప్రభుత్వం దౌత్యపరంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. దీంతో అప్పీలు చేసుకోవడానికి అక్కడి కోర్టు అనుమతించింది. ఎట్టకేలకు పూర్తి విచారణ జరిపిన న్యాయస్థానం మరణ దండనను జైలు శిక్షగా మారుస్తూ 2023 డిసెంబర్ 28న తీర్పునిచ్చింది. దీన్ని కూడా అప్పీలు చేసుకునేందుకు 60 రోజుల గడువిచ్చింది. దీంతో అందుబాటు లో ఉన్న అన్ని న్యాయమార్గాలను వినియోగించుకున్న మన విదేశాంగ శాఖ వారి విడుదలకు విశేష కృషి చేసింది. అవన్నీ ఫలించి ఈరోజు వారు స్వదేశానికి చేరుకోవటంతో భారత్‌కు దౌత్యపరంగా గొప్ప విజయం లభించినట్లయింది. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు, ప్రత్యేకంగా ప్రధాని మోదీ చొరవ వల్లే తమ విడుదల సాధ్య మైందని దిల్లీకి చేరుకున్న నేవీ మాజీ అధికారులు అన్నారు. సోమవారం తెల్లవారు జామున విమానా శ్రయానికి చేరుకున్న వారు 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. 'ఎట్టకేలకు క్షేమంగా ఇంటికి వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆయన వ్యక్తిగత జోక్యం లేకుంటే ఇది సాధ్యమయ్యేది కాదు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీకి కూడా నా కృతజ్ఞతలు' అని ఓ అధికారి అన్నారు. 'మోదీ జోక్యం చేసుకొని ఖతార్ ప్రభుత్వంతో ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం వల్లే మేం ఈరోజు మీ ముందున్నాం. ప్రధానికి, ఖతార్ ఎమిర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడానికి నా దగ్గర మాటల్లేవు. వారిద్దరి మధ్య ఉన్న సత్సంబంధాలే మా విడుదలకు దారితీశాయని దిల్లీకి చేరుకున్న నావికాదళ మరో మాజీ అధికారి అన్నారు. గల్ఫ్ దేశమైన ఖతార్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు. భారత్ పెద్దెత్తున ఎల్ఎన్‌జీని అక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. దోహాకు గణనీయంగా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలపై.. గతంలో సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, ఈజిప్ట్ దేశాలు ఖతార్‌కు దారితీసే జల, వాయు, భూమార్గాలను దిగ్బంధించాయి. ఆ కష్ట సమయంలో కూడా మనదేశం నిర్మాణ సామగ్రి, ఆహార సరఫరాలో దోహాకు లోటు చేయలేదు. ఇరుదేశాల మధ్య రక్షణ సహకార రంగ ఒప్పందాలున్నాయి.

# పాకిస్థాన్‌లో సంకీర్ణం.. ఆయనే ప్రధాని !

**ఇస్లామాబాద్:**
పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు ప్రయత్నాలు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు తమతో కలిసి వచ్చే పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ), ముత్తహిదా ఖ్వామీ మూమెంట్(ఎమ్‌క్యూఎమ్)పార్టీలకు అధ్యక్ష, నేషనల్ అసెంబ్లీ స్పీకర్ పదవులతో పాటు పలు మంత్రి పదవులిచ్చేందుకు నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్(పీఎంల్-ఎన్)అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆదివారం పీపీపీ, ఎంక్యూఎం పార్టీ నేతలతో నవాజ్ షరీఫ్ జరిపిన చర్చలు విజయవంతమైనట్లు సమాచారం. ప్రధాని పదవిని మాత్రం పీఎంఎల్(ఎన్) తీసుకోనుంది. ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్(పీటీఐ)ను తప్ప మిగిలిన పార్టీలన్నింటినీ ప్రభుత్వ ఏర్పాటుకు నవాజ్‌షరీఫ్ ఆహ్వానించారు. ఈసారి మిలిటరీ కూడా నవాజ్ షరీఫ్‌కే మద్దతు పలుకుతోందని సమాచారం. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో పీఎంఎల్ ఎన్‌కు 76 సీట్లు రాగా బిలావల్ బుట్టో నేతృత్వంలోని పీపీపీకి 54 సీట్లు,ఎంక్యూఎం పార్టీకి 17 సీట్లు వచ్చాయి. ఇక ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పీటిఐ పార్టీకి అత్యధికంగా 97 సీట్లు రావడం గమనార్హం. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజారిటీ ఏ పార్టీకి రాకపోవడంతో సంకీర్ణం అనివార్యమైంది.



# అల్‌జజీరా జర్నలిస్టు.. ఇజ్రాయెల్ ఆర్మీ సంచలన ప్రకటన

జెరూసలెం: పాలస్తీనాకు చెందిన అల్‌జజీరా విలేకరి మహమ్మద్ వషా హమాస్ సీనియర్ కమాండర్‌గా పనిచేస్తున్నాడని ఇజ్రాయెల్ ఆర్మీ సంచలన ప్రకటన చేసింది. గాజాలోని హమాస్ క్యాంపులపై తాము చేసిన దాడుల్లో ఈ విషయం వెలుగు చూసినట్లు తెలిపింది. మహమ్మద్ వషాకు చెందిన ల్యాప్‌టాప్‌లో దొరికిన చిత్రాలే ఇందుకు ఆధారాలని తెలిపింది. హమాస్ యాంటీ ట్యాంక్ మిసైల్ యూనిట్ హెడ్‌గా వషా పనిచేశారని వెల్లడించింది. 'హమాస్ క్యాంపులో దొరికిన ఒక ల్యాప్‌టాప్‌పై మా ఇంటెలిజెన్స్ దర్యాప్తు జరిపింది. దానిలో మహ్మద్ వషా కార్యకలాపాలకు సంబంధించిన చిత్రాలు దొరికాయి. త్వరలో జర్నలిస్టు ముసుగులో ఉన్న ఉగ్రవాదుల వివరాలు ఇంకెన్ని యటపెడతామో ఎవరికి తెలుసు' అని ఐడీఎఫ్ లెఫ్టినెంట్ కల్నల్ అవిచే అడ్రే అన్నారు.




# అమెరికా అగ్రరాజ్య నిర్మాతల్లో ఒకరు

## అబ్రహం లింకన్ జయంతి నేడు

వాషింగ్టన్ :
భగవంతుడు సృష్టించిన మనుషులందరిలోనూ ఒకే రంగు గల రక్తం ప్రవహిస్తోంది. అయితే కొందరు పుట్టుకతో భాగ్యవంతులు, మరి కొందరు నిరుపేదలు. మనిషికి మనిషి గౌరవం ఇవ్వాల్సివస్తే ఎవరిని గౌరవించాలి. ధనవంతుడినా లేక పేదవాడినా లింకన్ని ప్రశ్నిస్తే.. ఎగాదిగా చూస్తాడు. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఉంటుందంటాడు. ఇదే విషయాన్ని త్రికరణశుద్ధిగా నమ్మినవాడు అబ్రహాం లింకన్! 1861.. అమెరికా గతిని మార్చేసిన సంవత్సరం. మానవతావాది, నిస్వార్థ ప్రజాస్వామ్య నేత అబ్రహాం లింకన్ aా దేశ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించారు. ఆయనకు ముందు 15మంది, తర్వాత చాల మంది ఆ పీఠం మీద కూర్చున్నారు. అయితే, ఎవరూ ఆయన స్థాయిని చేరుకోలేకపోయారు. ఇప్పటికీ అమెరికా ప్రజల ఆరాధ్య అధ్యక్షుడు లింకనే అంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆయన అమెరికన్ల మనసులపై ముద్రవేశారు. 1809, ఫిబ్రవరి 12న అమెరికాలోని కెంటకీలో జన్మించాడు లింకన్. తండ్రి వడ్రంగి పనులు చేసేవాడు. చిన్నతనంలోనే విషజ్వరాల కారణంగా తల్లిని పోగొట్టుకున్నాడు. ఆర్థిక కష్టాల కారణంగా తరచూ వలసలు వెళ్లే కుటుంబంలో పెరగడంతో పెద్దగా చదువుకోలేదు. తల్లి మరణం తర్వాత తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. అయితే సవతి తల్లి లింకన్‌పై ఎంతగానో వాత్సల్యం పెంచుకుంది. సొంతబిడ్డలాగా సాకేది. ఆమె పెంపకంలోనే లింకన్ నీతి, నిజాయతీలను ఒంటబట్టించుకున్నాడు. 'మనిషికి బాగా జీవితంలో అన్నిటికన్నా ముఖ్యమైనది ఆత్మగౌరవం' అన్న తన తల్లి మాటలు లింకన్ మనసులో చెరగని ముద్ర వేశాయి. ప్రతి మనిషికి ఆత్మగౌరవం ఉంటుందని మనస్ఫూర్తిగా నమ్మినవాడు లింకన్. అందుకే నలుపు, తెలుపు భేదాలను అంగీకరించలేకపోయాడు. దేశంలో నల్లవారు బానిసత్వంలో మగ్గుతుంటే సుస్థిరత ఎక్కడుంటుందని ప్రశ్నించాడు. `అందుకే.. దేశంలో బానిసత్వం, వర్ణవివక్షను రూపుమాపుతానని ప్రకటించాడు. 'ది డివైడెడ్ స్పీచ్' పేరుతో ఆయన చేసిన ప్రసంగం అమెరికన్ల భవిష్యత్తునే మార్చివేసింది. మనుషులంతా సమానమని, వర్ణభేదం వద్దంటూ లింకన్ ఇచ్చిన పిలుపు చాలామందిని కదిలించింది. లింకన్ అమెరికా అధ్యక్షుడయ్యేలా చేసింది. నల్లవారి అభ్యున్నతి కోసం లింకన్ మరింత ముందుకెళ్లాడు. వీరికి ఓటు హక్కు కల్పిస్తానని ప్రకటించాడు. దీంతో కొందరు శ్వేత జాతీయులు లింకన్పై కుట్రపన్నారు. అంతమొందించేందుకు ప్రయత్నిం చారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన లింకన్ను 1865 ఏప్రిల్ 15న జాన్ విల్కిస్ బూత్ అనే డ్రామా నటుడు తుపాకీతో కాల్చిచంపాడు. అమెరికా అగ్రరాజ్యంగా అవతరించేందుకు పునాదులేసిన లింకన్ మరణంతో ప్రపంచం నివ్వెరపోయింది. ఆ దేశ చరిత్ర నుంచి ఓ దార్శనికుడు కనుమరుగయ్యాడు.



# ప్రాథఃస్మరణీయుడు థామస్ అల్వా ఎడిసన్



### విద్యుత్ వెలుగులు విరజిమ్మచేసిన మహానుభావుడు

ఆధునిక పరిజ్ఞాన ఆసరాతో, విద్యుత్ రంగంలో వచ్చిన అనూహ్యమైన మార్పులతో, మనిషి జీవన విధానం నేడు విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతున్నది. అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవాడు. సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవి. నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయి. అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు. ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేడు ఆయన జయంతి..1847, ఫిబ్రవరి 11న, అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో మిలాన్ అనే పట్టణంలో జన్మించారు.. 1879 వ సంవత్సరం ఎడిసన్ కు తన జీవిత కాలంలో ఒక గొప్ప సంవత్సరం అని చెప్పాలి. ఆయనకే కాదు మనందరం నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ చక్కగా చేసుకునేందుకు కారణం ఆ సంవత్సరమే. విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసే విధానాలను కనుగొని నాటికి ఏభై సంవత్సరాలు అయినను విద్యుత్ ఉపయోగించి కాంతిని సృష్టించే పక్రియ మాత్రం అందని ద్రాక్షపండే అయింది. ఎడిసన్ ఆ దిశగా పరిశోధనలు జరిపి ప్లాటినం ఫిలమెంట్ ను ఉపయోగించి పనిచేసే లైట్ బుల్బ్ రూపొందించారు. అది నిజంగా శాస్త్ర సాంకేతిక రంగంలో సరికొత్త మైలురాయి అని చెప్పవచ్చు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

● యనగంటి రమేష్



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 12 నినాదం న్యూస్:** బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటించాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని గుండాల మండల పరిధిలోని వ్యవసాయ మహిళా కూలీలతో కాచనపల్లి సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు యనగంటి రమేష్, అటికం శేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు అనేక పోరాటాలతో త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ముమ్మాటికి ఈ 4 లేబర్ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు కనీస వేతనాలు నిర్ణయించే విధానాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కు సమ్మె ఆసమ్మె చేస్తున్నటువంటి కార్మికుల మీద నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ అక్రమ కేసులు పెడుతూ చిత్రహింసలు పెడుతుందిఈ కేంద్ర ప్రభుత్వం అందుకే ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సమ్మెకు గ్రామీణ భారత్ బంద్ కు అమాలి కార్మిక రంగం. ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవసాయ కూలీలు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్స్ తదితర కార్మికవర్గ యూనియన్ల నుండి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఐఎఫ్టియు సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోఅరుణోదయ జిల్లా కార్యదర్శి యనగంటి చిరంజీవి,ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు ఎనగంటి లాజర్, అఖిల భారత రైతు కూలి సంఘం మండల నాయకులు నాయకులు బొమ్మెర వీరన్న,పూసం కృష్ణ, కంకటి నాగమణి ,యనగంటి స్వరూప,కాంపాటి దేవమ్మని, మెంతెన సుభద్ర,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ప్రారంభమైన భక్త రామదాసు జయంతి ఉత్సవాలు



**పాలేరు, జనవరి 012(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం భక్త రామదాసుగా పేరుగాంచిన కంచర్ల గోపన్న రామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లిలోని ధ్యానమందిరంలో సోమవారం నుంచి ఆయన 391వ జయంత్యుత్సవాలు ప్రారంభమయ్యాయి. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం శ్రవణ్ కుమార్ ధ్యాన మందిర పూజారి సౌమిత్రి రమేష్, భక్త రామదాసు విద్యుత్ కళాపీఠం సభ్యులు రాధాకృష్ణ మూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ముందుగా గ్రామంలో కళాకారులతో నగర కీర్తన వీధుల్లో రామదాసు కీర్తన ఆలపిస్తూ ప్రదర్శన అనంతరం మందిరం అభిషేకం పూజలు ఈ సందర్భంగా విద్యా రమ్య ప్రభుత్వం ఉమ్మడి లక్షణాచార్యులు వారి బృందం భక్త రామదాసు కీర్తనలు ఆలపించారు.ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాలను ప్రధాన పూజారి సౌమిత్రి రమేష్ పూజలు నిర్వహించారు. ఏటా మూడు రోజులపాటు ఈ వేడుకలు నిర్వహిస్తూన్నప్పట్టికి మమ అనిపిస్తున్నారు. దక్షిణ భారత దేశంలో దిగ్గజ వాగ్గేయకారులలో ప్రముఖుడైన రామదాసు విశిష్టతకు తగిన రీతిలో వార్షిక కార్యక్రమాలు, కార్యకలాపాలు జరగడం లేదనేది జగమెరిగిన సత్యం.ప్రతి సంవత్సరం మాఘశుద్ధ తదియ నుంచి ఉత్సవాలు ప్రారంభిస్తారు. రామదాసు పదోతరం వంశీయులు కంచర్ల శ్రీనివాస్ కుటుంబీకులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు హాజరవుతుంటారు.మూడు రోజులపాటు రామదాసు కీర్తనలు, నగర సంకీర్తన, వాయిద్య ప్రదర్శనలు, భక్తి నృత్యాలు, గాన కచేరీలు, వాగ్గేయకారుల ప్రదర్శ నలు తదితర కార్యక్ర మాలు నిర్వహిస్తుంటారు.ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఉత్సవాలు సాగాల్సి ఉన్నా ప్రభుత్వం, భద్రాచలం దేవస్థానం మొక్కుబడి గానే పూర్తి చేస్తున్నారు.

## ఆర్యవైశ్య సంఘ అభ్యున్నతికి కృషి చేస్తా..

● పట్టణ అధ్యక్షుడిగా అర్వపల్లి ఏకగ్రీవ ఎన్నిక..



**ఇల్లందు,ఫిబ్రవరి12(నినాదం న్యూస్):** ఆర్యవైశ్య సంఘ అభ్యున్నతికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఇల్లందు పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ అన్నారు.ఆదివారం పట్టణంలోని స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ,మాజీ పట్టణ అధ్యక్షుడు పాబోలు మణికిరణ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశంతో పాటుగా పట్టణ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు.ఇల్లందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా అర్వపల్లి రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.కాగా ఇరువురు పోటీకి సిద్దంగా ఉన్నప్పటికీ ఐక్యంగా అర్వపల్లి రాధాకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.సంఘ సభ్యుల సహకారంతో పట్టణ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ప్రతి సభ్యునికి అందుబాటులో వుంటానని అన్నారు.కాగా అధ్యక్షుగా ఎన్నికైన ఆయనకు ఆర్యవైశ్య సంఘం జిల్లా,రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు.సమావేశంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మిజోరాం గవర్నర్‌ను సన్మానించిన మిరియాల దంపతులు



**ఇల్లందు, ఫిబ్రవరి12(నినాదం న్యూస్):** మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు, సతీమణి లక్ష్మిని సోమవారం రాజ్ భవన్ లో మున్నూరుకాపు సంఘ రాష్ట్ర నాయకులు మిరియాల దంపతులు లయన్ చంద్ర మోహన్, వినయలు మర్యాద పూర్వకంగా కలిసారు.అనంతరం ఘనంగా సన్మానించారు.

## పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు : ఎస్సై రామారావు

● విద్యార్థులకు స్నాక్స్ వితరణ



**కారేపల్లి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు, కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా సుమారు 40 రోజులకు సరిపడా స్నాక్స్ ను పరస పట్టాభి రామారావు పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి ఇరవై వేల రూపాయల ఖరీదు గల స్నాక్స్ ను సోమవారం ఎస్సై రామారావు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటేనే పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించగలరని అన్నారు. ఈ పరీక్షల సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందజేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు విద్యార్థులకు చేస్తున్న సహాయ సహకారాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ..పాఠశాలకు నిరంతరం సేవలందిస్తున్న పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహకారాలు ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నజీర్, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి ఆలయంలో అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

● అమ్మవారి మేలుకొలుపు సేవతో ఉత్సవాలు ప్రారంభం
● జగన్ గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు
● వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ రావుల శేషగిరి దంపతులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ లో వెలసిన శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు జగన్ గురూజీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తెల్లవారుజామున అమ్మవారి మేలుకొలుపు వేడుకలతో ఉత్సవాలు ప్రారంభమై అనంతరం గోపూజ, అమ్మవారి గ్రామ ఊరేగింపు పల్లకి సేవ ఉత్సవాలు, 108 కళాశాలతో నీటిని మహిళలు తలపై మోసుకొచ్చి పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకలకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు, ఆలయ ధర్మకర్త రవీందర్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులు ప్రత్యక్షంగా అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అర్చకులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి హోమం నిర్వహించారు. చివరగా అమ్మవారి పవళింపు సేవతో సోమవారం కార్యక్రమాలు ఆలయంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారినీ దర్శించుకుని పునీతులయ్యారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు

● కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్



**కొండాపూర్ ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని తొగరపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు వేయించడం జరిగిందని కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ అన్నారు. సోమవారం తన సొంత గ్రామమైన తొగర్ పల్లి లొ సొంత నిధులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం ఊరు వేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభు కొండాపూర్ ఎంపిటిసి నరసింహారెడ్డి, మగ్రి ప్రదీప్ గ్రామ ప్రత్యేక అధికారి సూర్యాపేట మోష, షరీఫ్, సేవాదళ్ నాయకులు దేవయ్య పాల్గొన్నారు.


## శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌గా వెంకారెడ్డి



**శేరిలింగంపల్లి- నినాదం న్యూస్:** శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ గా కె.వెంకారెడ్డి నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న కె.వెంకారెడ్డిని శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌గా నియమిస్తూ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలో శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ రావు సస్పెషన్ కు గురైన విషయం విదితమే. కాగా రాజేంద్రనగర్ డివిజన్ ఆరిడీఓ మల్లయ్య ఇక్కడ ఇన్చార్జ్ డిప్యూటీ కలెక్టర్‌గా వ్యవహరించారు. ఐతే మల్లయ్య తాజాగా గోధావరి ఖనికి బదిలీ అవ్వగా ఆయన స్థానంలో కే.వెంకట ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో వలస కూలి మృతి

**నిజాంపేట్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మండలానికి చెందిన బల్కం చేలుక తండావాసి లోటావత్ బాబు నాయక్ వయస్సు 35 బతుకుదెరువు కోసం వలస కూలిగా కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ లో పనిచేస్తుండగా ఫ్యాక్టరీ సెలవు ఉండడంతో నిత్యవసర సరుకుల కోసం బయటకు రాగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు ఏది ఏమైనప్పటికీ భార్యభూళిపాయి ఇద్దరు పిల్లలు కుటుంబ పెద్దను కోల్పోయి అనాధలుగా మిగిలారు.



## తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ బాసరత్ అల్లాహ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ బాసరత్ అల్లాహ్ ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం నేషన్ లిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్, తెలంగాణ మైనార్టీ అధ్యక్షులు ఎండి పాషా ఆదేశమునుసారంగా హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహమ్మద్ బాసరత్ అల్లాహ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భముగా నూతన ఉపాధ్యక్షులు మహమ్మద్ బాసరాత్ అల్లాహ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. నూతన ఉపాధ్యక్షులుని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యక్షులు మొహమ్మద్ బాసరత్ అల్లాహ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో రామారావు దంపతులకు సన్మానం



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 12 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలను చేపట్టిన నాటి నుండి నేటి వరకు మండల ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ ప్రజాభిమానాన్ని పొందుకున్న ఎంపీడీవో, ఎంపీడీవో జిల్లా అధ్యక్షులు మార్తి రామారావు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, ఎంపీవో శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవో రామారావు దంపతులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిటి అనూష, కోఆప్షన్ సభ్యులు రహీం, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, ప్రవీణ్, సతీష్, ఫణీంద్ర, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ ఓల్డ్ పెన్షన్ స్కీం కోసం ఒంటిపూట ఆహార దీక్ష




**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 12 నినాదం న్యూస్:** 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్క కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వెంటనే (ఓపిఎస్ )ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని కోరుతూ 21 రోజులు పాటు ఒకపూట భోజనం చేస్తూ దీక్ష చేస్తున్నట్లుగా మండల పరిధిలోని మర్కోడ్ కాంప్లెక్స్ పరిధిలోని, గల ఎంపీపీఎస్ జాకారం పాఠశాల హెచ్ఎం షేక్ మహమూద్ పాషా ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాలు చేస్తున్న భారతదేశంలోని ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులందరూ రోజు రోజుకు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారుప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రతి నిరుద్యోగికి ఒక కల ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ ఉద్యోగం కంటే ప్రైవేటు ఉద్యోగాలే నయం అన్న చందంగా రోజులు గడుస్తున్నాయిపెళ్లి చేసుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వరుడైతే ఎగిరి గంతేసి పిల్లనిచ్చే పరిస్థితి నుంచి, ప్రభుత్వ ఉద్యోగం అయినా ఓల్డ్ పెన్షన్ స్కీం పరిధిలోకి రాని ఉద్యోగి అయితే పిల్లనివ్వడానికి కూడా ఆలోచిస్తున్నారుప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగం "మేడిపండు" అన్న చందంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగం చేస్తు ప్రస్తుతం దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్న ఉద్యోగులకు ఆ నిజం తెలుస్తుంది ఈ దీక్ష ఫిబ్రవరి 13 ,2024 నుండి మార్చి 4, 2024 వరకు కొనసాగుతుందని తెలిపారు.

## హాశీష్ ఆయిల్ తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్







**చందానగర్, నినాదం న్యూస్:** హాశీష్ ఆయిల్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు చందానగర్ పోలీసులు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఓ ఆటోను ఆపేందుకు ప్రయత్నిస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక బ్యాగుతో పారిపోతున్నట్లు గమనించిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగును పరిశీలించగా అందులో 750 గ్రాముల హాశీష్ ఆయిల్ ఉన్నట్లు గుర్తించారు. హాశీష్ ఆయిల్ తరలిస్తున్న బోరబండకు చెందిన ప్రవీణ్ కుమార్ (32), విశాఖపట్నంకు చెందిన సాయికుమార్ (28) ను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన పిర్యా దులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జామండ్లపల్లి గ్రామం చంద్రుతం డాకు చెందిన ఆంగోతు లింగమ్మ తన తండ్రి మరణించి 15 సంవత్సరాలు అయిందని తహసిల్దార్ కార్యాలయం నుండి మరణ ధ్రువీకరణ పత్రము ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామ రేగడితండాకు చెందిన గణేష్ తను డిగ్రీ పూర్తి చేసి ఉపాధి లేక ఇబ్బందిగా ఉన్నదని తన అర్హతకు తగిన ఉద్యోగాన్ని ఇప్పించగలరని కోరారు. బయ్యారం మండలం కోటగడ్డ గ్రామానికి చెందిన నల్లబెల్లి శ్రీనివాస్ తన గేదె మూడు సంవత్సరాల క్రితం మరణిస్తే వివరాలు తెలిపి అధికారులకు తెలియజేశానని అట్టి గేదకు సంబంధించిన ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించగలరని కోరారు. గూడూరు మండలం చిన్న ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కమల గత ప్రభుత్వంలో తనకు గృహలక్ష్మీ పథకం కింద ఇల్లు మంజూరు కాగా కొంత పనిని చేపట్టినానని అట్టి నిర్మాణముకు ఇప్పుడు ఇందిరమ్మ ఇంటిగా సాంక్షన్ చేసి తనను ఆర్థికంగా ఆదుకోగలరని కోరారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వచ్చిన 114 దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈఓ రమాదేవి, సిపిఓ సుబ్బారావు, జిల్లా అధికారులు, మండలాధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి: అదనపు కలెక్టర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** ప్రజావాణి దర ఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టర్ సమా వేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్ రెడ్డితో కలిసి ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి దరఖా స్తులను స్వీకరించారు. మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్య పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయా రుచేసి వేసవిలో తాగునీటి కొరత రాకుండ చూడాలని అధికా రులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 43 దరఖా స్తులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో ఏడిఏ రామారావు నాయక్, అశోక్, జ్యోతి పద్మ,శంకర్, అధికారులు పాల్గొన్నారు.


## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**భువనగిరి, ఫిబ్రవరి 12( నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వారు ప్రజల నుండి 34 దరఖాస్తులను స్వీకరించారు.ఇందులో రెవిన్యూ శాఖ 24, జిల్లా పంచాయతీ అధికారి 5, జిల్లా ఉపాధి కల్పన శాఖ 2, మున్సిపాలిటీ, రోడ్లుభవనాల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన దేవాలయ భూమిని కాపాడాలి..

**గోడిశాల వెంకన్న సిపిఎం నాయకులు.**



**కేసముద్రం ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** సోమవారం రోజున మహబూబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అన్యక్రాంతమైన భూమిని రక్షించాలని ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని సిపిఎం పార్టీ నాయకులు గోడిశాల వెంకన్న గ్రీవెన్స్ సెల్లో అధికారులకు ఫిర్యాదు చేయడమైనది. గోడిశాల వెంకన్న మాట్లా డుతూ కేసముద్రం మండలంలోని తాళ్లపూసపెల్లిలో గత కొన్ని ఏళ్ల నుండి దేవాలయ భూమికి సంబంధించిన సర్వేనెంబర్ 384లో 4ఎకరాల 9 గుంటల భూమిని ఆలయ పూజారి అక్రమించుకొని చుట్టూరా పెన్సింగ్ చేయడం వల్ల గుడికి వెళ్లే భక్తులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు .తక్షణమే అక్రమనకు గురైన ఆలయ భూమిపై విచారణ జరిపించి గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అన్నారు. అదేవిధంగా తాళ్లపూస పెళ్ళిలోని ఊరు పెద్ద చెరువు శిఖం భూములు అన్యక్రాంతానికి గురైనవని అట్టి భూముల్లో బావులు తవ్వి ఊరు పెద్ద చెరువు ను పూడ్చేస్తున్నారని దీనిపైన కూడా సర్వే నిర్వహించి చెరు వు శికం భూములు అన్యకాంతం కాకుండా చూడాలని అధికారులను కోరడమైనది.

## మొబైల్ రైతు బజార్ సేవలను వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) :** మొబైల్ రైతు బజార్ సేవలను ప్రజలందరూ వినియోగించుకో వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి కోరారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో "మొబైల్ రైతు బజార్" వాహనానికి ఆయన రిబ్బన్ కట్చేసి జెండా ఊపి ప్రారంభిం చారు.ఆయన మాట్లాడుతూ ప్రజలు కూరగాయలు, ఆకుకూరలు కొనడానికి మొబైల్ రైతు బజార్ సేవలను వినియో గించుకోవా లని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా రైతు నుండి ప్రజల వద్దకు తీసుకొచ్చే మొబైల్ రైతు బజారు సేవలను వినియోగించు కోవాలని, నాబార్డ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల సమన్వయ సహ కారంతో భువనగిరి రైతు ఉద్యానవన ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్వారు ఈమొబైల్ రైతు బజార్లు నడపడం శుభపరిణా మన్నారు. రైతులను భాగస్వాములు చేసి మొబైల్ రైతుబజార్ సేవలను విస్తరించాలని ఆయన అధికారులకు సూచించారు. మొబైల్ రైతు బజార్ ద్వారా అదనపు కలెక్టర్ స్వయంగా కూరగాయలు కొనుగోలు చేసారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సి. హెచ్.కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి అన్నపూర్ణ,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మీ, మొబైల్ రైతు బజార్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

- **కరపత్ర ఆవిష్కరణ చేసిన సేవాలాల్ సేన డోర్నకల్ ఇన్చార్జి భూక్య నరేష్ నాయక్**



**డోర్నకల్ ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):** మరిపెడ మండల కేంద్రంలోని సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య నరేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నియోజక వర్గ అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా సేవాలాల్ జయంతి వేడుకలను భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని, మరియు నియోజకవర్గానికి 20 లక్షల రూపాయల చొప్పున 10 కోట్ల రూపాయలు నిధులు కేటాయిం చాలన్నారు.జయంతి వేడుకలలో ప్రతి ఒక్క బంజారా బిడ్డ పాల్గొనాలని, అలాగే లిహర్ ఘర్ లగాడో భోగ్లిఅంటే ప్రతి బంజారా బిడ్డ ఇంటి ముందు సేవాలాల్ మహారాజ్ ను స్మరిస్తూ లిభోగ్లి నిర్వహించాలని అన్నారు.ఆరోజు సెలవు గనుక ఇవ్వక పోతే బంజారా ఉద్యోగస్తులందరూ సెలవు పెట్టుకోవాలన్నారు. జయంతి కరపత్రాల ఆవిష్కరణ చేసి రేపటినుండి అన్ని మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు కరపత్రాలను ఆవిష్కరణ చేయాల న్నారు. కార్యక్రమంలో సాధువులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్ను జయప్రదం చేయాలి



**నూతనకల్ ఫిబ్రవరి 13నినాదం న్యూస్:** ఈనెల 16న జరగ బోయే పారిశ్రామిక సమ్మె ,గ్రామీణ బందును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని చిల్పకుంట్ల ,నూతనకల్ గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో సామాజిక అసమానతలను పెంచిపోషించే దిశలో మతం కులం పేరుతో తీవ్ర విభజనను ప్రతిబింభిస్తుందని గుర్తుచేశారు. కేంద్రం కార్పోరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటన పూలుకోవాలని దేశవ్యాప్తంగా కేంద్ర ,రాష్ట్ర, కార్మిక ,ఉద్యోగ ,కర్షక కూలి సంఘాల ఆధ్వర్యం లో ఐక్యంగా సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, రంగారెడ్డి,కిరణ్ కుమార్ ,మధు, భరత్, అశోక్, మల్లయ్య, వెంకటరెడ్డి, నాగమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలో తనిఖీ చేస్తుండగా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ఎన్ డిపిఎస్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితులు రోషన్ కుమార్ సింగ్, మురుగేష్ ,మహమ్మద్ అంజద్ పాషా గంజాయి తాగుతూ మిగిలిన గంజాయిని అమ్మి వచ్చిన నగదుతో జల్సాలు చేసే వారని తెలిపారు. వీరి నుండి 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిల్లల పెంపకాన్ని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, డిఎస్పి నాగభూషణం, సిఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ రూరల్ ఎస్సైగా అనిల్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**కోదాడ, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):** కోదాడ రూరల్ ఎస్సైగా అనిల్ రెడ్డి సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ సాయి ప్రశాంత్ సూర్యపేట సిసిఎస్కు బదిలీకావడంతో ఆయన స్థానంలో అనంతగిరి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అనిల్ రెడ్డి కోదాడ రూరల్కు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో అందరి సహకారంతో శాంతి భద్రతల పరి రక్షణకు కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యత లు స్వీకరించిన ఎస్.ఐ అనీల్ రెడ్డి కి స్వాగతం పలికారు.



### అనంతగిరి ఎస్సైగా నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

అనంతగిరి మండల ఎస్సైగా నవీన్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ అనిల్ రెడ్డి కోదాడ రూరల్ మండలానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట పట్టణంలోని ట్రాఫిక్ ఎస్ఐగా విధులు విధులు నిర్వహిస్తున్న నవీన్ కుమార్ అనంత గిరి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో అందరి సహకారంతో శాంతి భద్రతల పరి రక్షణకు కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ నవీన్ కుమార్ కి స్వాగతం పలికారు.

# రేపు జరిగే బీఆర్ఎస్ సభను అడ్డుకుంటాం..

**డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12( నినాదం న్యూస్ ):** బిఆర్ఎస్ పార్టీ రేపు నల్లగొండలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని జిల్లా పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా తొమ్మిది సంవత్సరాలు కాలంగడిపి ఈరోజు కాంగ్రెస్ పార్టీ విమర్శించడం మరి కృష్ణానది జిల్లాలపై గత ప్రభుత్వ ఉన్నప్పుడే పక్క రాష్ట్రాన్ని కట్టబెట్టి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు హామీలు అమలు చేసి మరో రెండు హామీలకు క్యాబేజీ మిగతా రెండు గ్యారెంటీలు కూడా 100 రోజుల్లో పూర్తి చేస్తానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బల హీన వర్గాల కోసం తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడు తుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలు చుకుంటుందని ఉమ్మడి జిల్లాలో ఉన్నటు వంటి రెండు పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు టిఆర్ఎస్ పార్టీ అవలంబి స్తున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిలి శ్రీనివాస్. తమ్ముడబో యిన అర్జున్, పైడిమర్రి నరసింహ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు మాలికాంత రెడ్డి, మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్ ,తంగేళ్ల సత్తి రెడ్డి పొలగాని వెంకటేష్ గౌడ్ బొంగర్ల వినోద్, కుక్కల సురేష్,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం..




**పరకాల ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధలకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ , పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి , బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు: బిళ్ళ రమణారెడ్డి ప్రారంభించారు. ఈవి. శ్రీనివాస్రావు మాట్లాడుతూ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 ఏళ్లు పైబడిన వయో వృద్ధు లకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, రెడ్ క్రాస్ డాక్టర్లు డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, సాగర్, పవన్, నరసింహ చారి, శ్రీకాంత్, గ్రామస్తులు, వృద్దులు పాల్గొన్నారు.

## నడికుడలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



**పరకాల ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :** నడికుడ మండల కేంద్రంలో పరకాల శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నడి కూడ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నడి కూడా కాంగ్రెస్ పార్టీ మండల బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ఏ మొఖం పెట్టుకొని నల్గొండకు వస్తున్నాడని ప్రశ్నించారు. బుర్ర దేవేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఎల్ఎస్బిసిని పూర్తి చేయకుండా నల్లగొండను ఎడారిగా మార్చిన వ్యక్తి కెసిఆర్, రేపు నలగొండకి ఎలా వస్తాయని ప్రశ్నించారు,కెసిఆర్ ముక్కు నేలకు రాసి నల్లగొండ ప్రజలకు క్షమాపణ చెప్పి రావాలని అన్నారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన రొయ్యల పులుసు తిన్న కెసిఆర్, రాయలసీమను రత్నాల సీమ చేస్తానన్నాడని ఆరోపించారు. హైదరాబాదులో ఏపీ సీఎం జగన్తో కలిసి బిర్యానీతిని కృష్ణాజలపై పై ఒప్పందం చేసుకొని, తెలంగాణ ఆన్యాయం చేశా రని ధ్వజమెత్తారు. కెసిఆర్ జగన్తో కుమ్మక్కై తెలంగాణ ప్రయోజ నాలను దెబ్బతీశాడన్నారు. ఆయన రాకను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం నడికుడా మండల కేంద్రంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాలహాల్ రావ్, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్, నడికూడ మండల మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహ మ్మద్ అజిత్,నడికూడ మండల కార్యదర్శి , సోషల్ మీడియా కన్వీనర్ పెగడ విష్ణు,పులిగిల్ల గ్రామం అధ్యక్షులు బళ్ళు రమేష్, నర్సక్కపల్లి గ్రామం అధ్యక్షులు జంకాజువ్వ కుమారస్వామి, ముస్తాలపల్లి గ్రామం ఎస్సి సెల్ అధ్యక్షులు బోట్ల అనిల్,రామకృష్ణపూర్ గ్రామం అధ్యక్షులు పింగిలి లింగారెడ్డి, నడికూడ గ్రామ యువ నాయకులు రావుల సురేష్,బుర్రం మహేందర్, చౌటపర్తి గ్రామం నాయకులు దుబ్బల రాజకుమార్, దుప్పటి జాజి తదితరులు పాల్గొన్నారు..

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయుని జయంతి

**ముఖ్యఅతిథిగా కేసముద్రం మండల ఎంపీడీవో రవీందర్**



**కేసముద్రం ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో పద్మశాలి భవనంలో నిర్వహించిన మార్కండేయ జయంతి ఉత్సవంలో భాగంగా మండల అధ్యక్షులు సామల నర్సయ్య పతాక ఆవిష్క రణ చేశారు. మండల అధ్యక్షుడు సామల నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో ముఖ్యఅతిథిగా కేసముద్రం మండల ఎంపీడీవో రవీందర్ పాల్గొని మార్కండేయుడు మృ కండు మరుద్వతీ దంపతుల కుమారుడు మార్కండే యుడు ఇతను జీవితాంతం శివనామస్మ రణతో జీవిస్తూ పద్మశాలీలందరికీ ఆరాధ్య దైవంగా కీర్తింపబడుతున్నాడని చెప్పారు. కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీను కోశాధికారి మామిడాల శ్రీనివాస్ కన్వీనర్ సామల రమేష్ పట్టణ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్ యువజన అధ్యక్షులు చలమల్ల కిరణ్ కార్యదర్శి బొద్దుల సతీష్ కోశాధికారి రంజిత్ సామల ఉపేందర్ సామల వెంకటేశ్వర్లు సామల సూరయ్య రాపోలు రమేష్ సామల శ్రీనివాస్ సామల రమేష్ కుసుమ సాంబమూర్తి మిడతనపల్లి అంజయ్య కాముని రమేష్ బేతు కృష్ణమూర్తి మరియు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు..



**పరకాల ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్ :** పరకాల మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాల మండలం నాగారంలో శివ భక్త మార్కండేయ ఆలయంలో శ్రీభక్తమార్కండేయ మహర్షి జయంతి వేడుకలు పరకాల మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి బిక్షపతి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేయనైనది.తొలుత శివ భక్త మార్కండేయ మహర్షికి పూజలు నిర్వహించిన అనంతరం పద్మశాలి పులిజెండా నాగారం గ్రామ అధ్యక్షులు మెండు కృష్ణమూర్తి ఆవిష్కరిం చారు. ముఖ్యఅతిథులుగా ట్రస్టు బోర్డు అధ్యక్షులు డాక్టర్ మంత్రి కాశయ్య, కార్యదర్శి చిదురాల దేవేందర్,పోపా అద్యక్షులు డాక్టర్ పోతాని రాజేశ్వర ప్రసాద్, నడికూడ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గాదె శంకరయ్య,పరకాల చేనేత సొసైటీ అధ్యక్షులు మంత్రి రాజేందర్, పరకాల పట్టణ గౌరవ అధ్యక్షులు మార్త బిక్షపతి, అద్యక్షులు బాసాని దయాకర్ , మార్కండేయ చిట్స్,ఫైనాన్స్ అధ్యక్షులు రాచర్ల అశోక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నడికూడ మండల పద్మశాలి సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు. .

## పిఎసిఎస్లో ఖాళీగా ఉన్న పదవులకు ఎన్నిక జరపాలి

**కోదాడ, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామ పిఏసిఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న మూడవ వార్డు డైరెక్టర్, ఆరవ వార్డు డైరెక్టర్ పదవులకు త్వరితగతిన ఎన్నిక నిర్వహించాలని గ్రామ పిఏసిఎస్ మాజీ డైరెక్టర్, గ్రామ మాజీ ఎంపీటీసీ నెల్లూరు వీరభద్రరావు జిల్లా సహకార సంఘం శాఖ అధికారిని సోమవారం వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వీరభద్ర రావు మాట్లాడుతూ.... పి ఎస్ ఎస్ పరిధిలోని మూడవ వార్డు డైరెక్టర్ పదవి ఖాళీ అయినందున అట్టి స్థానంలో కో ఆప్షన్ డైరెక్టర్ ను ఎన్నుకొనుట కొరకు, ఆరవ వార్డు డైరెక్టర్ గత సంవత్సరం నుండి డిసెంబర్ నెలలో అమెరికాకు వెళ్ళినందున సహకార చట్టం ప్రకారం మూడు నెలల సంఘ కార్యవర్గ సమావేశంలో పాల్గొనక పోయిన పదవికి అనర్హులు కావున... పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు....

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 2కు విశేష స్పందన

**ప్రజల ముంగిట్లోకి కేంద్ర పథకాలు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్**




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముంగిట్లోకి తేవడం జరిగిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 2 కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాల గురించి అవగాహన పెంపొం దించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలనే అకుం ఠిత దీక్షతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే వీటిని చాలామంది వినియోగించుకుని లబ్ది పొందుతున్నారని గుర్తు చేశారు. ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన వారిచే సభలో వారి అనుభవాలను, అనుభూతులను స్వయంగా వివరింపజేశారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ పథకాల ప్రయోజనాలు అందుతాయని, అందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సంకల్ప యాత్ర ద్వారా మీ ముంగిటకు వచ్చిన అధికారులకు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్– పి ఎంజెఏవై, పీఎం ఉజ్వల యోజన, పీఎం పోషణ అభియాన్, జన్ దన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన తదితర పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ పథకాల కింద దరఖాస్తులు సైతం స్వీకరించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి, ప్రజలకు పంపిణీ చేశారు. స్థానికులతో సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. పీఎం ఉజ్వల స్కీం కింద దరఖాస్తు చేసుకున్న వారికి అక్కడికక్కడే గ్యాస్ కనెక్షన్‌తోపాటు శాంక్షన్ లెటర్లు, గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు ఎంపీ అందజేశారు. కార్యక్రమంలో సిబిసి ఎఫ్ పిఓ ధర్మ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు,కార్పొరేటర్లు సుమిత్ర కిషోర్, మల్లేష్ యాదవ్, నారాయణ, దన్యూ ఇండియా ఇన్సూ రెన్స్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్యామసుం దరి, మున్సిపాలిటీ మేనేజర్ రమేష్, కెనరా బ్యాంక్ మేనేజర్ శివచరణ్, ఆఫీసర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## గొంతు వాపు రాకుండా పశువులకు టీకాలు



**ఆర్మూర్, పీబ్రవరి 12(నినాదం న్యూస్):** ఆర్మూర్,వెటర్నరీ హాస్పిటల్ పరిది లోని పశువులకు గొంతువాపు టీకాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 146 పశువులకు టీకాలుఇవ్వడం జరిగింది.పశువులు ఉదయం మేత కొరకు బయటకు వెళ్లడం వలన హాస్పిటల్ తొందరగా తెరవాలన్న ఆర్మూర్ రైతుల విజ్ఞప్తి మేరకు హాస్పిటల్ ఉదయం 8.00 గంటలకు తెరవడం జరుగుతోంది కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.అని పశుల డాక్టర్ జియాఉద్దీన్, తెలిపారు.

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) ఎస్.కిరణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన పి.యాదిరెడ్డిని బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో ఎస్.కిరణ్ కుమార్‌ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సోమవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డికి బీసీటీయూ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్ భూపతిరెడ్డిని పురస్కరించుకుని బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. సోమవారం ఆయన కార్యాలయంలో భూపతిరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు జె. శ్రీనివాస్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖుతుబుద్దిన్ సేవలు చిరస్మరణీయం: అదనపు కలెక్టర్





**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):** ప్రజావాణిఫిర్యాదులనుఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఐడిఓసి ప్రజావాణి హాల్లో ఆర్డీవో పద్మావతి, జడ్పి సిఈఓ రామ మహేశ్వరరెడ్డితో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధం చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయని తెలి పారు.ఖుతుబుద్దిన్ చేసిన సేవలు చిరస్మరణీ యమనీ అదనపు కలెక్టర్ కొనియాడారు. ఫిబ్రవరి 6న మరణించిన ఖుతుబుద్దిన్ 2002లో తహశీల్దార్‌గా ఉద్యోగ విరమణ చేసి అప్పటి నుండి ఉమ్మడి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తన సేవలు కొనసా గించారు.

వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిగా తన సేవలు సుదీర్ఘ కాలం అందిం చారు. ప్రజావాణి ప్రారంభం కాకముందు ఉద్యోగులు అందరూ కుతుబుద్దిన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రజావాణి అనంతర కుతూబుద్దిన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## దిక్సూచి బ్రోచర్ ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :** ఆర్యవైశ్య గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిక్సూచి బ్రోచర్ ఆవిష్క రించారు. సోమవారం నగరంలోని అసోసియే షన్ కార్యాల యంలో అధ్యక్షులు కుకూట్ల నవీన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గందె శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఈనెల 18న ఆదివారం ఖలీల్ వాడిలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో దిక్సూచి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు వారి భవిష్యత్తు ప్రణాళికను ఏవిధంగా రూపకల్పన చూసుకోవాలని, చేసుకున్న ప్రణాళిక ప్రకారం వారు ఎంచుకున్న లక్ష్యాలను ఏ విధంగా సాధించాలనే అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ నిపుణులు వివరిస్తారన్నారు. విద్యార్థులు ఎంచుకునే లక్ష్యాలకు సంబంధించిన ప్రశ్నలను నివృత్తి చేస్తారని అంతేకాకుండా తల్లిదండ్రులు పిల్లలను విలువలతో ఏ విధంగా పెంచాలని వారి పిల్లలు ఎంచుకున్న గమ్యాలను చేరడానికి ఏ విధమైన తోడ్పాటును అందించాలనే విషయాలను నిపుణులు వివరిస్తారని వారు తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు తాటిపాముల బాలకృష్ణ, చకినం అమర్నాథ్,సరప్ శ్రీకర్ తదితరులు పాల్గొని పోస్టర్ అవిష్కరించారు.

## పిల్లలను ఎత్తుకెళ్లే వ్యక్తి అనే అనుమానంతో దాడి

### చికిత్స పొందుతూ మృతి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. పిల్లలను ఎత్తుకెళ్లే వ్యక్తిగా అనుమానించి ఒకరిపై సోమవారం నగరంలోని గాయత్రి నగర్ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు దాడికి పాల్పడగా ఆ వ్యక్తి తీవ్రంగా గాయాలపాల య్యడు. గాయపడిన వ్యక్తిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్లితే నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్ గ్రామనికి చెందిన రాజు (40) పశువుల కాపరిగా పనిచేస్తూ జీవిస్తున్నాడు. అతనికి అప్పుడప్పుడు అమ్మవారు పూనుతుందని (అమ్మవారిని ఆరాధించే) స్థానికులు తెలిపారు. అందులో భాగంగానే ఆ వ్యక్తి అమ్మవారి పూజకు ముందుగా చీర, జాకెట్లు ధరించే వాడని చెబుతున్నారు. సోమవారం ఉదయం రాజు నగరంలోని గాయత్రి నగర్ లో ప్రవేశించగా స్థానికులు అతన్ని పిల్లలు ఎత్తుకెళ్లే వ్యక్తిగా అనుమానించి కర్రలతో దాడిచేసి కుట్టడంతో అపస్మారక స్థితికిలోకి వెళ్ళాడు. పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని పోలీస్టేషన్ కు తరలించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోవెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ మేరకు నాల్గవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ట్రాన్స్ జెండర్‌లపై వస్తున్న పుకార్లు నమ్మవద్దు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** చిన్నపిల్లలను ఎత్తుకుపోతున్నామనే సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లలో వాస్తవం లేదని ట్రాన్స్ జెండర్స్ రక్ష, జరీనా, శ్యామలా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్మూర్, రుద్రూర్‌లలో సోషల్ మీడియాలో మాపై కొందరుకావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మాపై సమాజంలో ఇప్పటికే చిన్న చూపు ఉందని, ఇలాంటి పుకార్లు వదంతులు చేయడం వలన ప్రజలు మమ్మల్ని అసహ్యించుకునే అవకాశం పెరుగు తుందని దయచేసి మాపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఇప్పటికీ మేము సమా జంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఎవ్వరూ ఉద్యోగాలు ఇవ్వక పోవడంతో బిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్నామని ఇలా పుకార్లు చేయడం వల్ల మా బ్రతుకు అగమ్యగోచరంగా మారనుందని అన్నారు. మేము రోడ్డుపై చిన్న పిల్లలు కనిపిస్తే ఆశీర్వదించి వెళతామని, షాపింగ్ మాల్స్, దుకాణాల ఓపెనింగ్‌లలో వారు ఇచ్చినది తీసుకొని వారు చల్లగా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించి, అందరి మేలు మాత్రమే కోరుకుంటామన్నారు. అడుక్కుని తిని బతికే మాపై కావాలని కొందరు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మా అందరికీ ట్రాన్స్ జెండర్‌గా గుర్తింపు కార్డులు ఉన్నాయని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్ కాని వారు ఎవరైనా మా చుటుపక్కల కనిపిస్తే మేమే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారిని అప్పగిస్తామన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు తమను అర్థం చేసుకోవాలని కోరారు. సమా వేశంలో హారతి, గంగా, ప్రియా, ప్రజ్ఞా, అలకనంద తదితర ట్రాంజెండర్లు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సమ్మక్క వేలం ఆదాయం 4.42 లక్షలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతర వేలం పాటలు సోమవారం నాడు నిర్వహించారు. కొబ్బరికాయలు,బెల్లం, లడ్డు పులిహోర, కోళ్ల అమ్మకాలు ఇతరములు వేలంపాట ద్వారా 4.42 లక్షల ఆలయం వచ్చినట్లు జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు. రేపటినుండి జాతరకు సంబంధించిన పనులను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొత్త కొండ ఆలయ ఈవో కిషన్ రావు, సీని యర్ కాంగ్రెస్ నాయకులు కొలుగురి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, గుడికందుల రాజు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధన మేరకే పని చేయాలి

### అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(నినాదం న్యూస్)** ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ –2010 కు లోబడి ఉండాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో ప్రయివేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆరు ఆసుపత్రులు ఒక పరీక్ష కేంద్రం డయాగ్నొస్టిక్ సెంటర్ కు దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. అమ్మ హాస్పిటల్ వనపర్తి, (రెన్యువల్), లక్ష్మి మహాదేవ హాస్పిటల్ పెబ్బర్, లక్ష్మి నరసింహ క్లినిక్ అండ్ డయాగ్నొస్టిక్ ఘనపూర్, ప్రసన్న పాలిక్లినిక్ వనపర్తి, మైక్రో ల్యాబ్ డయాగ్నొస్టిక్ సెంటర్ వనపర్తి, అయార పాలి క్లినిక్ వనపర్తి, ఆదిత్య చిన్నపిల్లల ఆసుపత్రి ఆత్మకూరు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో అమ్మ హాస్పిటల్ గడువు తీరిన బయో మెడికల్ వేస్టేజ్ ధృవీకరణ పత్రం సమర్పించటం తో కమిటీ పెండింగ్ లో పెట్టినది. ప్రసన్న పాలి క్లినిక్ వనపర్తి సైతం సరైన డాక్టర్, సిబ్బంది లేరని పెండింగ్ లో పెట్టడం జరిగింది. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలకు తుచ తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యువల్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, పట్టణ సీఐ నాగభూషణ రావు, ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎలాంటి కిడ్నాప్ గ్యాంగ్ తిరగటం లేదు

- సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారం నమ్మొద్దు
- అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి
- కిడ్నాప్‌కు పాల్పడ్డ ముగ్గురిపై కేసులు నమోదు చేశాం: పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :** జిల్లాలో ఎలాంటి కిడ్నాప్ గ్యాంగ్ తిరుగడం లేదని, సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు వదంతులు నమ్మవద్దని, చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోవద్దని, అనుమానితులు కనిపిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలని పోలీ సు కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్ అన్నారు. సోమవారం నగరంలోని కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించిన విలేకరుల సమా వేశంలో సీపీ మాట్లాడుతూ గత రెండున్నర నెల లుగా మూడు చైల్డ్ మిస్సింగ్ కేసులు నమోదయాయని ఆర్మూర్, వన్ టౌన్, నిజామాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో వేరువేరు ఘటనలు జరుగగా ట్రేస్ చేశామని నేరస్తులను అరెస్టు చేశామన్నారు. ఈ మూడు కేసులలో నేరస్తులు ఎవ్వరు కూడా ఒకరికి ఒకరికి మధ్య సంబంధం లేని వారని, నిజామాబాద్ జిల్లాలో పిల్లలను ఎత్తుకెళ్లే (కిడ్నాప్) గ్యాంగ్ తిరుగుతుందని మూడు కిడ్నాపులు చేసింది ఒకే గ్యాంగ్ అని సోషల్ మీడియాలో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో కొన్ని గ్రామాలలో, టౌన్ లలో ఇప్పటివరకు ఇలాంటి 15 సంఘటనలు జరిగాయని, అనుమానితులపై అక్కడి వ్యక్తులు దాడి చేసి తీవ్ర గాయాలు చేయడం జరిగిందని, గాయాల పాలైన వారికి ట్రీట్మెంట్ అందించడం జరిగిందని, విచారణ జరుపగా వారు పక్క రాష్ట్రాలు, పక్క జిల్లాలకు సంబందించిన అమాయకులని వారు పని చేసుకోవడం కోసం వచ్చిన వారని తేలింద న్నారు. వారిని కొట్టి తీవ్రంగా గాయపరిచిన వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మొద్దని, అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని సూచించారు.

ఈ 15 సంఘట నలో ఎక్కడా కూడా కిడ్నాప్ కోసం నేరం కోసం వచ్చిన వారు కాదని, వారిపై నేర చరిత్ర లేదని అక్కడ ఉన్న ప్రజలు మాత్రమే అనుమా నించి వారిపై దాడి చేయడం జరిగిందని గుర్తించామని అన్నారు. ఈ 15 కేసులలో అనుమానితులపై ఎక్కడ కూడా క్రిమినల్ కేసు లు లేవని ఈ సందర్భంగా తెలిపారు. సోమవారం నగరంలోని గాయత్రి నగర్ లో ఖానాపూర్ కు చెందిన బర్రెల కాపరి రాజు అనే వ్యక్తి పై అక్కడి ప్రజలు అనుమానంతో దాడి చేయడం జరిగిందని ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించడం జరిగిందని దాడి చేసిన వ్యక్తులలో ఐదుగురిని ఐడెంటిఫై చేశామని మిగతా వారిని గుర్తించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గ్రామాల్లో ఉన్న వీడిసి లలో సివిల్ పంచాయతీలు, క్రిమినల్ పంచాయతీలు పరిష్కరిస్తూ ఒక వర్గం వారికి మాత్రమే మేలు చేసి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని గ్రామంలో సమస్యలు ఎదురైతే సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని అన్నారు. గ్రామ బహిష్కరణ, కుల బహిష్కరణ లాంటిది చేసే అధికారం గ్రామాభివృద్ధి కమిటీలకు లేదని అన్నారు. జిల్లాలో గల్ఫ్ ఏజెంట్లకు కార్యాలయాలకు ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారికి లైసెన్స్ ఉందా లేదో చూసి ఇవ్వాలని అన్నారు. గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయి చాలామంది యువత ఇబ్బందులు పడుతున్నారని, గతంలో వందల్లో కేసులు నమోదయాయని, 50 శాతం మందికి మాత్రమే లైసెన్సులు ఉన్నాయని అన్నారు. లైసెన్స్ లేని నకిలీ ఏజెంట్ల చేతిలో ప్రజలు మోసపోవద్దని అన్నారు. గల్ఫ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను మోసం చేస్తున్న నకిలీ ఏజెంట్ల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నార్కోటెక్స్ డ్రగ్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, దినిపై ప్రభుత్వం ఫోకస్ చేస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజలు, యువత ఈ డ్రగ్స్ కు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ డ్రగ్స్ కు రోజు రోజకు వినియోదారులు ఎక్కువవుతున్నారని, ఈ డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అమ్ముతున్నట్లు తెలిస్తే సమాచారాన్ని పోలీసు వారికి అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డి సి పి జయరాం, ప్రోబేషనరి ట్రైనీ ఐపిఎస్ బి. చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

## మునగాల ఎస్ఐగా అంజిరెడ్డి బాధ్యతలు స్వీకరణ



**మునగాల ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):** మునగాల పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బైరెడ్డి అంజిరెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన వి.ఆర్ సూర్యపేట నుండి బదిలీపై మునగాల కు వచ్చారు.ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన పి.మల్లేష్ సూర్యాపేట టౌన్ పోలీసు స్టేషన్ కు బదిలీ అయ్యారు. అంజిరెడ్డి మాట్లాడుతూ... మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువకులు చెడు వ్యాసనాలను దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందిస్తానన్నారు. పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని,ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ప్రజలతో మనకమై పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ముందుంటానని ఆయన పేర్కొన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్.ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**



వీణవంక మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన ముసక కొమురయ్య (49) అనే వ్యక్తి కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో సోమవారం రోజున తన వ్యవసాయ భూమి దగ్గర చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు మృతుడి భార్య ముస్క రేణుక ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై బి వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మృతుడి కి ఆర్థిక ఇబ్బందులతో పాటు కూతురికి పెళ్లి చేయాలన్న ఆలోచన తో ఎప్పుడు దిగాలుగా ఉంటూ ఈ సమస్యలకు తను ఆత్మహత్య చేసుకోవడమే శరణ్యమని భావించి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మల్లాపూర్ నూతన ఎస్సైగా పి.కిరణ్ కుమార్



**మల్లాపూర్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
మల్లాపూర్ మండలం నూతన ఎస్సైగా పి. కిరణ్ కుమార్ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ,పిల్లలని గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా పేరెంట్స్ కనిపెడుతూ ఉండాలన్నారు, ప్రతి గ్రామంలో సీసీ క్యామరలు ఏర్పాటు చేసుకోవాలని ,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని ,ఎవరు కూడా చట్ట వ్యతిరేకమైన కార్యకలపాలు చేయకూడదని , అలా చేస్తే చట్ట రీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అదే విధంగా శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం గా పనిచేస్తానని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## మల్యాలలో ఘనంగా మార్కండేయ జయంతి



**మల్యాల,ఫిబ్రవరి 12(నినాదం న్యూస్ ):**
మల్యాల మండల కేంద్రంలో సోమవారం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని మార్కండేయ ఆలయంలో అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మిట్టపల్లి లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, గాజుల రాములు, తాటిపాముల జగదీశ్వర్, మిట్టపల్లి దశరథం, భోగ రాజు, బండారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులు అధైర్య పడకుండా ప్రోత్సహించాలి

### -కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):**
వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అధైర్య పడకుండా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ లతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టళ్ళ నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసామని, కానీ కొంతమంది ఆఫీసర్లు మాత్రమే తమకు రిపోర్ట్ ఇస్తున్నారని, మిగతా అధికారుల నుండి ఎటువంటి రిపోర్ట్ తమకు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళను తప్పకుండా సందర్శించాలని, విద్యార్థులకు మనమే ఒక సపోర్ట్ సిస్టమ్ లా ఉండాలని పిల్లలు ఎలా చదువుతున్నారు, హాస్టళ్ళలో ఎం జరుగుతున్నది అన్ని విషయాలను తెలుసుకొని తమకు రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పరీక్షలలో ఫెయిల్ అయితే మళ్ళీ ప్రయత్నించాలని పరీక్షలే జీవితం కాదని కలెక్టర్ తెలిపారు. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత మరియు మోటివేషన్ తరగతులు, విద్య పట్ల అవగాహన తరగతులు నిర్వహించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాలు తనిఖీ చేయాలని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకు పిల్లలు చాలా సెన్సిటివ్ అయి వారి ప్రాణాలను తీసుకుంటున్నారని, అలా జరుగకుండా హాస్టల్స్ లో పిల్లలకు ఏదైనా సమస్య ఉంటె వార్డెన్లతో షేర్ చేసుకోవాలని, వారికి ఫ్రీ కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

### -సునీతా రావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్ ):**
బిఆర్ఎస్ అంటే బంది పోటు రాష్ట్ర సమితి, కవిత కేటీఆర్ ఏనాడైనా ఉద్యమంలో కనపడ్డారా, పార్టీ అధిష్టానం పార్లమెంట్ టికెట్ ఎవరికి ఇచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థి గెలుపు కృషి చేయాలి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా, మండల,బ్లాక్,పట్టణ,నగర అధ్యక్షులతో మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్రసత్య ప్రసన్న రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరాభవన్ లో జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు హాజరై మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో పార్టీ అధిష్టానం ఎవరికీ టిక్కెట్ ఇచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, దీనికోసం గ్రామస్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయండి, ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి, ఈ నెల చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తది మహిళలందరూ సిద్ధంగా ఉండాలి. పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధం కావాలి, తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాల్లో మినిమం 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే విధంగా మహిళ కాంగ్రెస్ పనిచేయాలి. పార్టీ కోసం పనిచేసే వారికి పెద్దపీట వేస్తాం.

# అట్టహాసంగా ప్రారంభమైన టిడబ్ల్యూజెఎఫ్ కార్యాలయం

**జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యాలయాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టి డబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాబురావు జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి హాజరై జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ జమ్మికుంటలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల పనిచేస్తున్న జర్నలిస్టులకు సొంత ప్రెస్ క్లబ్ కార్యాలయం లేదని గతంలోనే దానిని నిర్మించడానికి ప్రయత్నాలు జరగా అది మధ్యలోనే ఆగిపోయిందని అయినప్పటికీ స్థానిక జర్నలిస్టు మిత్రులు వారి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం శుభసూచికమని ఆయన అన్నారు. భవిష్యత్తులో తప్పకుండా జర్నలిస్టుల సంక్షేమానికి టిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలిపారు.



జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇవ్వాలి.
వైస్ చైర్మన్ స్వప్న కోటి.
అర్హులైన జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇవ్వాలని అంతే కాకుండా ప్రతినిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పత్రిక మిత్రులు వారికి సొంత కార్యాలయ భవనం లేకపోవడం బాధాకరమని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసినప్పటికీ వారు ఎలాంటి ఎదుగుదలకు నోచుకోకపోవడం కనబడుతుందని వారికి అండగా ప్రభుత్వం సహకరించాలని ఆయన కోరారు. స్థానికంగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని వారి సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా ప్రెస్ క్లబ్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు.
జర్నలిస్టులు బాధ్యతతో మెలగాలి.
జమ్మికుంట ఎస్సై రాజేష్.
జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని అలాంటి జర్నలిస్టులు తమ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.
జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలి.
జాతీయ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాబురావు.
ప్రతినిత్యం కత్తి మీద సామూలాంటి ఉద్యోగంలో ఉంటూ పనిచేసే జర్నలిస్టు తమ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలని అప్పుడే ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తారని ప్రతి జర్నలిస్టుకు నివేశన స్థలం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు.
అందుబాటులో ప్రెస్ క్లబ్ కార్యాలయం.
ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు రాసే జర్నలిస్టులు వారికి ఒక కార్యాలయం ఉండడం అవసరమని దాని ద్వారా ప్రజలు కూడా తమ సమస్యలను తెలపడానికి వస్తారని అలాంటి కార్యాలయాన్ని ఈరోజు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి అన్నారు. అనంతరం వచ్చిన అతిథులు జర్నలిస్టులకు యూనియన్ కార్డులను జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాను అయిత రాధాకృష్ణ చేతుల మీదుగా సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భానుచందర్ రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్ జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు వాసాల రామస్వామి సిపిఎం నాయకులు కొప్పుల శంకర్ యూనియన్ కోశాధికారి దెయ్యాల సుధాకర్ ఉపాధ్యక్షులు ఏపూరి సంపత్ సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్ పలువురు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

### పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని అప్పుడేచదువులో రాణిస్తారని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటారని చదువే విద్యార్థులకు మంచి భవిష్యత్తును నిర్ణయిస్తుందని పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని హైస్కూల్లో విద్యార్థుల చదువుని దృష్టిలో ఉంచుకొని రెండు మాసాల క్రితం ఉపాధ్యాయులకు అదనంగా బండారి రమ్య ను విద్యా వాలంటరీ గా ఏర్పాటు చేశారు ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యేంతవరకు రమ్యకు నెలల వారిగా జీతాన్ని తానే ఇస్తానని పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా కోరపల్లి హైస్కూల్లో ప్రిన్సిపల్ సమ్మయ్య సమక్షంలో మొదటి నెల జీతానికి సంబంధించిన చెక్కును వాలంటరీ రమ్యకు అందజేశారు అదేవిధంగా 10వ తరగతి విద్యను అభ్యసించే విద్యార్థులు ఈ పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధిస్తే 5000 రూపాయలు రెండో ర్యాంకు 2500 రూపాయలు నగదును విద్యార్థులకు అందిస్తానని పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్



గౌడ్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ గిరవేన రాజయ్య యాదవ్ డాక్టర్ గోపి పల్లె సంపత్ గౌడ్ తాటిగంటి వీరస్వామి పాఠశాల ఉపాధ్యాయులు చైతన్య దేవదాస్ ప్రకాష్ శ్రీనివాస్ నరహరి ప్రేమలత శ్రీధర్ శ్రీమన్నారాయణ రజిత తదితరులు పాల్గొన్నారు

## రెండో విడత దళిత బంధు కోసం సీఎం ఆఫీసుకు దరఖాస్తులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ నియోజకవర్గం లో రెండో విడత దళిత బంధు రాని లబ్ధిదారులు తమకు దళిత బంధు రెండో విడత విడుదల చేయాలంటూ బాధితులు తమ ఆధారాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్ట్ ఆఫీస్ ద్వారా దరఖాస్తులను పంపించారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి సభ్యులు మాట్లాడుతూశు క్రవారం రోజున జరిగిన దళితబంధు రెండవ విడత రాణి బాధితుల సమావేశంలో ప్రతి ఒక్క బాధితుల ఆధార్ బ్యాంకు పాసుబుక్ జిరాక్స్ లతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం జాతపరిచి పోస్ట్ చేస్తామని సమావేశంలో చెప్పడం జరిగింది వాటిని సోమవారం రోజున జమ్మికుంట పోస్ట్ ఆఫీస్ లో స్పీడ్ పోస్ట్ ద్వారా సీఎంఓ కార్యాలయనికి పంపించిన దళితబంధు సాధన సమితి సభ్యులు. దినికి సంబందించిన అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ వెంటనే స్పందించి మా సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు కోలుగూరి సురేష్ మంద రాజేష్ కోలుగూరి నరేష్ రామంచ రాకేష్ అకినపల్లి ఆకర్షన్ నాగరాజు రక్షిత్ దీపక్ కే సతీష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**జగిత్యాల, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు



తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, ఆర్డిఒలు, నర్సింహమూర్తి, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

**మల్యాల, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్ ):**
మండలంలోని మ్యాడంపల్లి గ్రామానికి చెందిన జనుప అక్షిత అనే ఇంటర్ విద్యార్థిని ఇటీవల చింతకుంట గురుకుల పాఠశాలలో సూసైడ్ చేసుకున్న విషయం తెలిసి%శీ%దే. అయితే సోమవారం హైదరాబాద్ లో బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం బీఎస్పీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వారు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు. ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 50 లక్షల నష్టపరిహారం అందజేయాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు ముదుగంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీలో ఎందుకు చర్చించడం లేదు

- 12వందల టీఎంసీలకుపైగా క్రిష్ణా నీటిని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏపీకి దోచిపెట్టింది నిజం కాదా
- ఎములాడ నియోజకవర్గంలో కొనసాగుతున్న 3వ రోజు పాదయాత్ర
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్ )**
క్రిష్ణా నదీ జలాల వాటాపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డ్రామాలాడుతున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఎన్నికల హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను దారి మళ్లించేందుకు క్రిష్ణా జలాల అంశాన్ని తెరపైకి తెస్తే గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలు, అవినీతి బయటకు రాకుండా బీఆర్ఎస్ నేతలు ఎదురు దాడి చేస్తోంది. రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని అసెంబ్లీ సమస్యను వృధా చేస్తున్నాయి'అని ధ్వజమెత్తారు. క్రిష్ణా జలాల్లో తెలంగాణ వాటా 512 టీఎంసీలు రావాల్సి ఉండగా, 299 టీఎంసీలకే అంగీకరించి గత 10 ఏళ్లలో 812 టీఎంసీల నీటిని ఏపీకి దోచిపెట్టి బీఆర్ఎస్ మోసం చేస్తే పోతిరెడ్డిపాడుకు పొక్కపెట్టి 4 వందలకు పైగా టీఎంసీల నీటినీ సీమకు కట్టబెట్టి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రెండు పార్టీలు కలిసి దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చి ప్రజల నోట్లో మట్టికొట్టారని మండిపడ్డారు. ప్రజాహిత యాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో యాత్ర చేస్తున్న బండి



సంజయ్ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బాలరాజుపల్లె మీదుగా చెక్కపల్లి, నూకలమర్రి గ్రామం వరకు యాత్ర చేశారు. ఆయా గ్రామాల్లో పాదయాత్ర చేశారు. అనంతరం నూకలమర్రిలో ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ప్రసంగ పూర్తి పాఠం వివరాలు.అయోధ్య రాముడి కట్టినప్పుడు దేవుడికి మొక్కారా ఏమని మొక్కుకున్నరు? బండి సంజయ్ మళ్లీ ఎంపీగా గెలవాలని కోరుకున్నట్లుగా ముక్తకంతంతో చెప్పిన నూకల మర్రి ప్రజలను ఉద్దేశించి 5 వందల ఏళ్ల భారత ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన మోదీ మళ్లీ ప్రధాని కావాలని దేవుడిని మొక్కండి. అయోధ్య అక్షింతలను కూడా రేషన్ బియ్యమంటూ హేళన చేస్తూ మోదీ అంటే కళ్లమంటతో కాంగ్రెస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నరు. దేవుడిని నమ్మని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు ఎందుకు ఓటేయాలి రాముడిని మొక్కేటోళ్లంతా అయోధ్య గుడి కట్టిన బీజేపీకి ఓటేయండి. దేవుడక్కర్లేద దేవుడిని మొక్కని వాళ్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓటేయండని సూచించారు.

## మల్యాల ఎస్ఐగా అబ్దుల్ రహీం బాధ్యతలు


**మల్యాల,ఫిబ్రవరి 10(నినాదం న్యూస్ ):**



మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సోమవారం అబ్దుల్ రహీం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసే తీగల అశోక్ ఎస్బీ కి బదిలీ కాగా, జగిత్యాల టౌన్ ఎస్ఐగా పని చేస్తున్న అబ్దుల్ రహీంను మల్యాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా పోలీస్ సిబ్బందితో పాటు, పలువురు నాయకులు ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని మోదీకి గల్ఫ్ కార్మికుల బహిరంగ లేఖ


**జగిత్యాల, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్):**



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 13, 14 రెండు రోజులు గల్ఫ్ దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబి పర్యటించనున్న సందర్భంగా గల్ఫ్ కార్మికుల పక్షాన టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఒక లేఖ రాశారు. గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివసిస్తున్నారని వారికి కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గమ్యస్థాన గల్ఫ్ దేశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ స్వదేశానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యం పంపిస్తున్న ప్రవాస భారతీయ కార్మికుల సేవలను గుర్తించాలని కోరారు. సౌదీ అరేబియా, యూఏఈ, ఓమాన్, కువైట్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయ సంఘాల ప్రతినిధులతో జనవరి చివరి వారంలో దుబాయిలో సంప్రదింపుల సమావేశం నిర్వహించి గల్ఫ్ కార్మికుల కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,సామాజిక భద్రతా పథకాల గురించి చర్చించారు. భారత్ – గల్ఫ్ దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాల అమలును సమీక్షించారు. ఈ సందర్బంగా భారత ప్రభుత్వానికి కొన్ని సూచనలు, కోరికలతో కూడిన నివేదిక తయారు చేశారు. "అహ్లాన్ మోదీ" బహిరంగ సభ, బాప్స్ హిందూ దేవాలయం ప్రారంభోత్సవం సందర్బంగా గల్ఫ్ ప్రాంతంలో పనిచేసే వలస కార్మికుల సంక్షేమానికి పథకాలు ప్రకటించాలని మంద భీంరెడ్డి ఆ లేఖలో కోరారు. ప్రవాసీ భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని చేర్చాలి. ఈసీఆర్, ఈసీ ఎన్నార్ అనే రెండు రకాల పాస్ పోర్టు దారులకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు.

## అవినీతి అక్రమాలకు పాల్పడిన కార్పొరేటర్ల ఆస్తులపై విచారణ జరిపించాలి

**కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్ ):**



కరీంనగర్ నగరంలో భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన కార్పొరేటర్ల ఆస్తులపై సీబీసిఐడి చే విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రజల ఓట్లతో ఎన్నికైన బిఆరెస్ కార్పొరేటర్లు ప్రజల సమస్యలను పక్కన పెట్టి అధికార దాహంతో అమాయక ప్రజల భూములను కబ్జాలు చేయడం,భూ తగదాల్లో చొరబడి లక్షలాది రూపాయలు ఆర్జించడం లాంటి చర్యలకు పాల్పడిన వారి అక్రమ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపి బాధిత ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు.ఈ మధ్య కాలంలో ఇట్టి సంఘటన ల పైన సీపీ గారు స్పందించిన తీరుతో, బి ఆర్ ఎస్ కార్పొరేటర్ల ను రిమాండ్ కు తరలించడం తో ప్రజలకు,బాధిత కుటుంబాలకు భరోసా కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు.అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి పై బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటని,జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంటనే స్పందించి వారిని పార్టీ నుండిబహిష్కరించాలని కోరారు.అధికారం ఉందనే అహంతోబిఆర్ ఎస్ వారి అవినీతి, అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని హేద్దేవా చేశారు.మరికొంత మంది కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు భూములను కబ్జా చేసిన వారు ఉన్నారని ప్రతి ఒక్కరినీ విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో భూ ఆక్రమణలు ఆపాలని ఎంతోమంది ప్రజల జీవితాలతో ఆడుకున్న భూమాఫియా పై ఉక్కు పాదం మోపాలని అసలు దోషులను వెలికి తీయాలని పైడిపల్లి రాజు కోరారు.



# ఈ మినరల్స్ మీ డైట్‌లో తీసుకుంటే..

**ప్రపంచ జనాభాలో 30 శాతానికి పైగా హైబీపీతో బాధపడుతున్నారని కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు, ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మరణాలకు హైపర్‌టెన్షన్ కారణం అవుతుంది. రోజూ దాదాపు ముప్ఫై వేల మంది దానివల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. హైపర్‌టెన్షన్ గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధులు, చూపు కోల్పోవడం, మానసిక సమస్యలకు దారితీస్తుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా ముఖ్యం. హైబీపీని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. మన ఆహారంలో కొన్ని పోషకాలు కచ్చితంగా చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు.**



**పొటాషియం..**

బ్లడ్‌ప్రెజర్ బెస్ట్‌ఫ్రెండ్ అని చెప్పొచ్చు. పొటాషియం రక్తనాళాల గోడలు, కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడులను, కండరాలను నియంత్రించటానికి తోడ్పడుతుంది. పొటాషియం హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తుంది, కండరాల తిమ్మిరిని తగ్గించడానికి తోడ్పడుతుంది. పొటాషియం కండరాలు, గుండె సంకోచాలను కూడా నియంత్రిస్తుంది. రక్తంలోని పొటాషియం గుండె వేగాన్ని క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది. హార్ట్‌బీట్‌ను క్రమబద్ధీకరించడానికి పొటాషియం తోడ్పడుతుంది. పొట్టుతీయని ధాన్యాలు, మాంసం, చిక్కుళ్లు, పండ్లు, కూరగాయల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ముఖ్యంగా అరటిపండు, చిలగడదుంపలు, ప్రూనే, ఆప్రికాట్లలో పొటాషియం మెండుగా ఉంటుంది.

**మెగ్నీషియం**

మెగ్నీషియం బ్లడ్ ప్రెజర్, బ్లడ్ షుగర్, కండర పనితీరు, నరాల పనితీరుని నియంత్రిస్తుంది. మెగ్నీషియం శక్తితోపాటు, ప్రశాంతంగా నిద్రపట్టేలా తోడ్పడుతుంది. ఇది శరీరంలోని నరాలు ,కండరాల పనితీరును నియంత్రిస్తుంది. హార్ట్‌బీట్ సమంగా ఉంచుతుంది. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో మెగ్నీషియం రిచ్ ఫుడ్స్ తీసుకోండి. గుమ్మడి గింజలు, బచ్చలికూర, బాదంపప్పు, జీడిపప్పు, ఆకుకూరలు, పాలు, డార్క్ చాక్లెట్, చిక్కుడు, బీన్స్, సోయా, అవకాడో పండ్లు, పప్పు దినుసులు, కాయధాన్యాలు, అరటిపండు, సోయాపాలు, కొన్ని రకాల చేపల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది.

**కాల్షియం**

కేవలం ఎముకలు, దంతాల ఆరోగ్యానికే కాదు.. కండరాలు, నాడులు సక్రమంగా పనిచేయటానికి, గుండె నార్మల్‌గా కొట్టుకునేలా చేయడానికీ సహాయపడుతుంది. కాల్షియం సమృద్ధిగా పొందడానికి.. డైరీ డిలైట్స్, ఫోర్టిఫైడ్ ఫుడ్స్, ఆకుకూరలు, చియా సీడ్స్, బాదం, అంజీర్ వంటి ఫుడ్స్ మీ డైట్‌లో చేర్చుకోండి.

అవని

### మీ టీలో ఈ మసాలాలు

# కలిపి తాగితే..



టీ.. ఈ పేరు వింటేనే ఎక్కడ లేని హుషారూ వచ్చేస్తుంటుంది. ఉదయం పూట కబుర్లు చెప్పుకుంటూ వేడివేడిగా తాగుతుంటే స్వర్గం ఇంకెక్కడో లేదు అనిపిస్తుంది. ఇక శీతాకాలం.. చల్లటి వాతావరణంలో టీ కిక్ ఇంకా పెరుగుతుంది. చలి కారణంగా వచ్చే బద్ధకం మొత్తం ఎగిరి.. యాక్టివ్‌గా మారతాం. టీ మితంగా తాగితే ఆరోగ్యానికీ మంచిదే. చలికాలంలో వేడి కప్పు చాయ్ తాగడం వల్ల అనేక ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాలను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. టీలో ఉండే.. ఎల్ – థియానైన్ వంటి అమైనో యాసిడ్స్ శరీర శక్తి స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. చలికాలంలో మీ చాయ్‌లో కొన్ని మసాలా దినుసులు యాడ్ చేసుకుని తయారు చేసుకుంటే.. అది ఇంకా హెల్తీగా మారుతుంది. ఈ టీ రోజూ తాగితే.. ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుందని నిపుణులు అంటున్నారు. ఇది ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటి అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తుంది.?



మీ టీలో నల్లమిరియాలు పొడి చేసి వేసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. నల్ల మిరియాల్లో పైపెరిన్ ఉంటుంది. ఇది శరీరం పోషకాలను గ్రహించుకోవడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్–ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తాయి. మిరియాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. మిరియాలు వేసిన టీ.. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. నల్ల మిరియాలు శరీరానికి వేడిని అందించి.. శ్వాసకోశ వ్యవస్థకు మేలు చేస్తుంది. మిరియాల్లోని పైపరైన్ శరీరంలోని హానికర ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించే యాంటీఆక్సిడెంట్‌గానూ ఇది పనిచేస్తుంది. పైపరైన్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. దీర్ఘకాల ఇన్‌ఫ్లమేషన్ వల్ల కీళ్లవాతం వంటి రుగ్మతలు తలెత్తుతుంటాయి.

# ఇన్వెస్టర్లకు ఒక్కరోజే రూ. 7 లక్షల కోట్ల లాస్..

## పభుత్వ స్టాక్స్ భారీ పతనం.. లిస్ట్‌లో ఎల్ఐసీ కూడా!

భారత స్టాక్ మార్కెట్ సూచీలు తీవ్ర ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్నాయి. ఇవాళ కూడా భారీగా నష్టపోయాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 523 పాయింట్ల పతనంతో 71,072 మార్కు వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 166 పాయింట్లు నష్టపోయి 21,616 వద్ద సెషన్ ముగించింది. ముఖ్యంగా కీలక అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఇంకా.. డిసెంబర్ నెలకు సంబంధించి కీలక గణాంకాల విడుదల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. వినియోగ దారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం కూడా ఇవాళే రానుంది. దీంతో ఇన్వెస్టర్లు లాభాలు కొనుగోళ్లకు మొగ్గు చూపగా షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది.

ఇవాళ హెవీవెయిట్ ఆర్థిక, బ్యాంకింగ్ రంగాల షేర్లు భారీగా నష్టపోయిన జాబితాలో ఉన్నాయి. వీటిల్లో ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ వంటివి సెన్సెక్స్ ఇండెక్స్‌లో ఎక్కువగా నష్టపోయాయి. మిడ్, స్మాల్ క్యాప్ రంగాల స్టాక్స్ కూడా పతనమయ్యాయి. %దీూజు% మిడ్ క్యాప్



ఇండెక్స్ 2.62 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3.16 శాతం తగ్గింది.

ఈ క్రమంలోనే ఇవాళ ఒక్క సెషన్‌లోనే BSE నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7.4 లక్షల కోట్లు తగ్గింది. కిందటి రోజు ఇది రూ. 386.4 లక్షల కోట్లుగా ఉండగా.. ఇవాళ్టికి అది రూ. 379 లక్షల కోట్లకు పడిపోయింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద వరుసగా పతనం అవుతూ వస్తోంది.

PSU షేర్లు డౌన్..
మార్కెట్లు గత 3 సెషన్లుగా ఎక్కువగా నష్టపోయేందుకు ప్రధాన కారణం ప్రభుత్వ రంగ కంపెనీల (PSU) స్టాక్స్ పతనం అవుతుండటం. కేవలం ఈ కంపెనీల్లో ఇన్వెస్టర్ల సంపద గత 3 సెషన్లలో చూస్తే రూ. 6.40 లక్షల కోట్లుగా ఉంది. ఫిబ్రవరి 12న BSE PSU ఇండెక్స్ 1.7 శాతం తగ్గింది.

షేర్లు ఎక్కువ పతనమై ఇన్వెస్టర్ల సంపద తగ్గేందుకు ప్రధానమైన స్టాక్స్‌లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC), ఇండియన్ రైల్వే ఫినాన్స్ కో ఈ రెండు రూ. 41 వేల కోట్ల చొప్పున నష్టపోయాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, NHPC రూ. 25 వేల కోట్ల చొప్పున ఎంక్యాప్ కోల్పోగా, NTPC లిమిటెడ్, ONGC రూ. 20,500 కోట్ల మేర పతనమయ్యాయి. ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు వంటివి వరుసగా రూ. 20 వేల కోట్లు, రూ . 19 వేల కోట్ల చొప్పున నష్టపోయాయి.

# 2 వారాల్లోనే లక్షకు రూ. 2 లక్షలు..

## ఇప్పుడు వరుసగా పతనం.. 6 రోజులుగా కిందికే..!

స్టాక్ మార్కెట్లు ఎప్పుడు ఎలా స్పందిస్తాయో చెప్పడం కష్టం. ఒకసారి లాభాల్లో, ఒకసారి నష్టాల్లో, ఒకసారి ఫ్లాట్‌గా ట్రేడవొచ్చు. ఇది ఎన్నో అంశాలపై ఆధారపడి ఉండొచ్చు. అందుకే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు అన్ని విషయాలు జాగ్రత్తగా గమనించాలి. ఇంకా సరైన స్టాక్స్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేయాలి. ఆయా కంపెనీ ఫలితాలు, ప్రకటనలు, పెట్టుబడి వ్యూహాలు, ప్రణాళికలు, ఒప్పందాలు ఇలా అన్నింటినీ గమనిస్తూ ఒక క్రమపద్ధతిలో పెట్టుబడులు పెడుతుండాలి. అప్పుడే దీర్ఘకాలంలో మంచి రిటర్న్ అందుకునే అవకాశం ఉంటుంది. రిస్క్ లేకుండా లాభాలు అందుకోవచ్చు. ఇక స్టాక్ మార్కెట్లు ఇటీవలి కాలంలో రికార్డు గరిష్ఠాలకు చేరిన సంగతి తెలిసిందే. తర్వాత ప్రస్తుతం కాస్త ఒడుదొడుకుల్లో ఉన్నాయి.
ఈ క్రమంలోనే మనం ఇప్పుడు ఒక స్టాక్ గురించి మాట్లాడుకుందాం. ఇది



ప్రభుత్వ రంగానికి చెందిన కన్‌స్ట్రక్షన్ సంస్థ– NBCC (ఇండియా) లిమిటెడ్. ఇది గత ఏడాది వ్యవధిలో 282 శాతం పుంజుకుంది. 6 నెలల్లో 180 శాతానికిపైగా పెరిగింది. నెల వ్యవధిలో కూడా 45 శాతానికిపైగా పుంజుకుంది. ఏడాది కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే వారి సంపద ఇప్పుడు రూ. 4 లక్షలకు చేరేది. అయితే ఇప్పుడు మాత్రం పెద్ద దెబ్బ పడింది. ఇప్పుడు వరుసగా ఆరో సెషన్‌లో ఈ స్టాక్ నష్టపోయింది. ఈ సమయంలో ఏకంగా 20 శాతానికిపైగా పడిపోయింది. ఇవాళ కూడా ఈ షేరు 10 శాతం లోయర్ సర్క్యూట్ కొట్టి రూ. 133.15 వద్ద స్థిరపడింది. ఇటీవలి భారీ లాభాల నేపథ్యంలో ఇప్పుడు షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్ చేసుకుంటున్నారని చెబుతున్నారు నిపుణులు.

### మరోసారి విచారం వ్యక్తం చేసిన

# ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి..



ఇన్ఫోసిస్ కంపెనీలోకి తన భార్యను తీసుకోకుండా తప్పు చేశానని కొద్ది రోజుల కిందట సంస్థ కోఫౌండర్ నారాయణ మూర్తి ఒక ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి తెలిసిందే. ఆ రోజుల్లో తాను తప్పుగా ఆలోచించానని.. ఇన్ఫోసిస్‌లో చేరేందుకు కోఫౌండర్లు అందరికంటే ఆమెకే ఎక్కువ అర్హతలు ఉన్నాయని అన్నారు. కుటుంబాన్ని కంపెనీలోకి తీసుకొస్తే మంచి కార్పొరేట్ పాలన చేయలేమని భావించానని.. అయితే అది తప్పు అని తర్వాతే తెలిసిందన్నారు. సరైన అర్హతలు ఉంటే వారికి సరైన అవకాశం కల్పించగలగాలని,, లేకుంటే వారి హక్కుల్ని లాక్కున్నట్లే అవుతుందని చెప్పారు. ఆ సందర్భంగా నారాయణ మూర్తి విచారం వ్యక్తం చేశారు కూడా. అయితే ఇప్పుడు మరో విషయంలో అలాగే చేశారు నారాయణ మూర్తి.
ఇన్ఫోసిస్ సంస్థలో ప్రారంభ రోజుల్లో చాలా మంది ఉద్యోగులకు.. తగినన్ని రివార్డ్స్ ఇవ్వలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు. సంస్థ ఉన్నతికి ఉద్యోగుల సహకారం ప్రధానమని అన్నారు. తాజాగా 'యాన్ అన్‌కామన్ లవ్: ది ఎర్లీ లైఫ్ ఆఫ్ సుధా అండ్ నారాయణ మూర్తి' అనే పుస్తకం ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు.
సంస్థ ఉన్నతికి ఉద్యోగులు చాలా కష్టపడుతున్నారని.. వీరికి కంపెనీ కో ఫౌండర్లకు ఇచ్చినంత స్టాక్ ఇవ్వలేకపోయానే అని చింతించారు. ఉద్యోగులు కూడా నాతో సమానంగా లేదా వారి సేవలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఉద్యోగులు సంస్థ వల్ల ప్రయోజనాలు పొందాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

నినాదం మార్కెట్

### పేటీఎం బ్యాంకుకు

# మరో దెబ్బ..

### ఆర్‌బీఐ గవర్నర్ షాకింగ్ కామెంట్స్..




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ, వన్97 కమ్యూనికేషన్స్ అనుబంధ సంస్థ పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవల భారతీయ రిజర్వ్ బ్యాంక్ కఠిన ఆంక్షలు విధించింది. డిపాజిట్లు స్వీకరించకుండా, వాలెట్స్, ఫాస్టాగ్స్ టాప్ అప్ చేసుకోకుండా నిషేధించింది. బ్యాంక్ కస్టమర్ల కేవైసీ సహా ఇతర విషయాల్లో దుర్వినియోగానికి పాల్పడినట్లు కేంద్ర బ్యాంక్ ఈ చర్యలు తీసుకుంది. బయటి ఆడిటర్లతో ఆడిట్ చేయించి మరీ ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. దీనిపై ఎన్నో పరిణామాలు జరుగుతున్నాయి. తాజాగా ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా స్పందించారు. పేటీఎంపై చర్యల్ని సమీక్షించాలనుకోవట్లేదని తేల్చిచెప్పారు.

'సమగ్ర అంచనా తర్వాతే రిజర్వ్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకుంది. ఫిన్‌టెక్ రంగానికి పూర్తి మద్దతు ఇస్తాం. ఆ సమయంలో ఆర్థిక స్థిరత్వం సహా కస్టమర్ల ప్రయోజనాల్ని పరిరక్షించడం వంటి వాటికి కట్టుబడి ఉంటాం. పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై మేం విధించిన ఆంక్షల్ని సమీక్షించే అవకాశం దాదాపుగా లేనట్లే.' అని వెల్లడించారు శక్తికాంత దాస్.

ఇదే సమయంలో పేటీఎం వ్యవహారంపై ఆర్‌బీఐ త్వరలో ప్రశ్నావళి విడుదల చేయనున్నట్లు సమాచారం. బ్యాంకులో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించామని చెప్పింది ఆర్బీఐ. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌పై విధించిన ఆంక్షలకు సంబంధించిన రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా ఆర్‌బీఐని ఈడీ, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్లు కోరాయి. ఈ క్రమంలోనే ఆంక్షల నుంచి బయటపడేందుకు మార్గాల్ని అన్వేషిస్తోంది పేటీఎం.

# టాస్క్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- అనువైన స్థలాల పరిశీలన
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 12: (నినాదం న్యూస్):**
యువతలో నైపుణ్యం పెంపొందించుటకు టాస్క్ సెంటర్ ఏర్పాటు దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా తో కలిసి టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం అనువైన ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం, పరిశ్రమ, విద్యా సంస్థల మధ్య సమన్వయం తీసుకురావడానికి టాస్క్ సెంటర్ దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.యువతకు నైపుణ్య అభివృద్ధికి శిక్షణ అందించేందుకు టాస్క్ సెంటర్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రకటించారని, దాని ప్రకారం ఐటి, ఇతర రంగాల్లో ఉపాధి నైపుణ్య శిక్షణకు నిపుణులు జిల్లాకు వచ్చి టాస్క్ సెంటర్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భవనాలను పరిశీలించారని కలెక్టర్ తెలిపారు. టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం మంత్రి ఆదేశాల మేరకు ఐటిఐలోని పాత కలెక్టరెట్ కార్యాలయం, ఎంపిడిఓ ప్రాంగణంలో పాత ప్రభుత్వ కార్యాలయాలు, పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం పరిశీలించామని కలెక్టర్ పేర్కొన్నారు. టాస్క్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేసి మంచి సెంటర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.టాస్క్ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్యం పెంపొందించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేలా అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ శిక్షణ ఏర్పాటు చేస్తామని, స్థానిక నిరుద్యోగ యువతకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు. అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ ఎదురుగా గల బస్ స్టాప్ లో ఉన్న విద్యార్థులతో సరదాగా కాసేపు ముచ్చటించారు.మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు అన్ని రకాలుగా సహకరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట టాస్క్ మేనేజర్ లు ప్రదీప్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ గంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్, సంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

## రైస్ మిల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి
### -నూతన అధ్యక్షుడు తాండ్ర అంజయ్య




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
మండల రైస్ మిల్ ఆపరేటర్లసమస్యలపరిష్కా రం కోసం నిరంతరం కృషి చేస్తానని నూతన అ ధ్యక్షుడు తాండ్ర అంజయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో వార్షికోత్సవం పురస్కరించు కొ ని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండ ల రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులుగా తాండ్ర అంజయ్య, కార్యదర్శిగా నౌవుండ్ల బ్రహ్మ చారి,ఉపాధ్యక్షులుగా బండారి తిరుపతి,రవీం దర్,విలాస్,బండారి రమేష్,సదయ్య, కోశాధి కా రిగా పూసాల సంపత్,కార్య వర్గ సభ్యులు పో గుల లక్ష్మ య్య, దుర్గ మహేందర్,రావుల వెంక టేష్,వీరగోని కిరణ్ గౌడ్, భూ సారపు ఓదెలు, బండారి స్వామి, శంకర్, అబ్బాస్, దండి సంప త్, కల్లేపల్లి ప్రసాద్ నూతన కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్‌కు కేరళ స్కూల్ విద్యార్థి ప్రచేతన్ ఎంపిక

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ కు చెందిన విద్యార్థి డి. ప్రచేతన్,19వ జాతీయ స్థాయి ఇంటర్ డిస్టిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ కు ఎంపికయ్యాడు. ఈ మేరకు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గుజరాత్ లోని అహ్మదా బాద్ సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించే జా తీయ స్థాయి అథ్లెటిక్స్ లో ఈనెల 16 నుండి 18 వరకు జరిగే పోటీలలో పాల్గొంటాడు. ఈ ఎంపిక పట్ల కేరళ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ సిజ్జు ఎస్.నాయర్ ప్రచేతన్కు క్రీడా దుస్తులు



షూస్,ఇన్నెర్స్,ట్రాక్ సూట్ అందజేశారు. ఈ కా ర్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్.నాయర్, వ్యాయా మ ఉపాధ్యాయుడు ఎ. అజయ్ కు మార్, పాఠశాల అధ్యాపక సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## జాతీయ కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్ ):**
మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సా ధించారు.ఈ నెల 11వ తేదీ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటలో షోటో కాన్ జపాన్ కరాటే-దూ ఇండియా హొంబు ఆధ్వర్యంలో నిర్వహిం చిన జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట 12 సంవత్సరాల వి భాగంలో బంగారు పతకం,కుంత్ విభాగంలో బంగారు పతకం సాధించగా కరీంనగర్ జిల్లాలో జరిగిన ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో కటా 9 సంవత్సరాల విభాగంలో జి.రి షివర్ధన్ బంగారు పతకాలు సాధించారు.ఐపీ ఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త మ స్వీయ రక్షణకు,ఆత్మరక్షణకు కరాటే అవస రమన్నారు.

## విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు

- ఏబివిపి జిల్లా కన్వీనర్ రాజశేఖర్
- రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి మొండి చేయి



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఓటాన్ అ కౌంట్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.7 5శా తం రూ.21వేల 389కోట్ల నిధులే కేటాయించ డం విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉ న్న చిత్తశుద్ధిని చూపెడుతోందని అఖిల భారతీ య విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ బండి రాజ శేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వి ద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా బడ్జెట్ కే టాయింపులో అతి తక్కువ బడ్జెట్ కేటాయించి న కారణంగా విద్యారంగం నిర్వీర్యమైందని, 20 14లో విద్యారంగానికి 11శాతం నిధులు కేటా యించిన టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక కేవలం 6.5శాతానికి త గ్గించిందని ఉన్నారు.అలాగే విద్యారంగానికి త క్కువ బడ్జెట్ కేటాయించడంవల్ల విద్యారంగం అ భివృద్ధి చెందకుండా పూర్తిగా నిర్వీర్యమైన పరిస్థి తి ఏర్పడిందని,అనేకసార్లు విద్యారంగానికి తగి న బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసిన ప్ప టికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా విద్యా రంగానికి ప్రాధాన్యత దక్కుతుందని, %శ్రీ%విద్యా రం గానికి సరిపడా బడ్జెట్ ప్రభుత్వం కేటాయిస్తుం దని ఆశపడిన విద్యార్థిలోకానికి కాంగ్రెస్ ప్రభు త్వం కూడా నిరాశే మిగిలించింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు తమ మ్యా నిఫెస్టోలో మొత్తం బడ్జెట్ లో విద్యారంగానికి 1 5శాతం బడ్జెట్ కేటాయిస్తామని హామీఇచ్చింది .అంటే దాదాపు రూ.40వేల కోట్ల పైగా నిధులు కేటాయించాల్సింది.కానీ ఇప్పుడు మొట్ట మొద టి బడ్జెట్లో కేవలం 7.75శాతానికి రూ.21 వేల 89కోట్లకు తగ్గించడం సిగ్గుచేటు అని విమర్శిం చారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగం పైన దృష్టి సారించి బడ్జెట్లో 30శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## వన దేవతలను దర్శించుకున్న మంథని ఎంపీపీ కొండా శంకర్



**మంథని ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ వనదేవతలను సోమవారం మంథని ఎంపిపి కొండా శంకర్ కుటుంబ సతీ సమేతంగా దర్శించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు విజయవంతం కావాలని మొక్కులు చెల్లించుకున్నట్లు వారు తెలిపారు. ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి

- జూలపల్లి నూతన ఎస్సై ఎన్ శ్రీధర్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
ప్రజలకు అందుబాటులో ఉంటూ పెండింగ్ కే సుల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి జి ల్లా జూలపల్లి నూతన ఎస్సైఎన్ శ్రీధర్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఇటీవల పోత్కపల్లి ఎస్ఐ గా పనిచేసి బదిలీపై జూలపల్లి ఎస్.హెచ్.ఓగా ఎన్ శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు.అనంతరం వా రు మాట్లాడుతూ ప్రజలకుఎల్లవేళలా అందుబా టులో ఉంటూ నేర నియంత్రణలో టెక్నాలజీ ని ఉపయోగించుకుంటూ కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని,అదేవిధంగా గాంజా,ఇతర డ్రగ్స్ సరఫరా,వినియోగించే వారి పై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.అలాగే సైబర్ సంబంధించి న నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తామ ని మండల ప్రజలు పోలీసులకు ఎల్లవేళలా స హకరించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.




## జాతీయ స్థాయి ఓపెన్ కరాటే లో మంథని విద్యార్థుల ప్రతిభ




**మంథని ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
వరంగల్ జిల్లా నర్సంపేట పద్మశాలి భవన్ లో ఆదివారం జరిగిన జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లో మంథని షోటో ఖాన్ కరాటే ఇన్స్టక్టర్ కొండ్ర నాగరాజు ఆధ్వర్యంలో 4 గురు విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబర్చారు. కటా, కుమితే విభాగంలో ప్రతిభను కనబరిచి 4 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్ మెడల్ సాధించటం జరిగింది. మెడల్స్ సాదించిన విద్యార్థులు. బీర ఆదిత్య తేజ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించటం జరిగింది. ఆల్ కలర్ బెల్ట్ కుమితే మరియు కటా విభాగంలో ఒర్సు శుశృత్, ఆత్మకురి అన్ష కుమితె లో గోల్డ్ మెడల్స్, నివాస్ సిల్వర్ మెడల్ సాధించటం జరిగింది. కరాటే పోటిలలో గెలుపొందిన విద్యార్థులను జే.కె. ఏ . షోటో ఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యుడు ఇన్స్టక్టర్ నూకల భానయ్య, సీనియర్ మాస్టర్స్ పర్ష బక్కయ్య, శంకర్ గౌడ్ అభినందించారు.

## చెరువులో పడి పశువుల కాపరి మృతి



**మంథని ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన చల్ల లింగయ్య (55) పశువుల కాపరి చెరువులో పడి ఆదివారం మృతి చెందాడు. ముత్తారం ఎస్ ఐ మధుసూదన్ రావు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు అతని భార్య లక్ష్మి రోజూవారి లాగానే పశు వుల ను మెపుతూ పారుపల్లి శివారులోని యాతల్ చెరువు వద్దకు మేతకు తీసుకు వెళ్లగా, పశువులు నీటిని తాగడం కోసం చెరువులోకి దిగాయి. నీటి లోతులోకి వెళ్లే క్రమంలో వాటిని ఆపేందుకు సదరు పశువుల కాపరి నీటిలో లోపటికి వెళుతుండగా అతని భార్య చేరువు లోపలికి దిగవద్దని కేకలు వేసినప్పటికి పశువుల కోసం లోపలికి వేల్లగా మునిగి గల్లంతయ్యాడని సోమవారం మృతదేహం లభ్యమైందని మృతుని భార్య తెలుపగా ఈ మేరకు ఎస్ఐ పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు. నిరుపేద కుటుంబానికి చేందిన లింగయ్య పశువుల కాపరిగా ఉండి కుటుంబాన్ని పోషించే అతను మృతి చేందడంతో అతని కుటుంబంలో అగమ్య గోచరంగా మారిందని గ్రామస్థులు వాపోయారు.

## క్రీడలతో మానసికోల్లాసం, క్రమశిక్షణ మెరుగుపడుతుంది




- వరంగల్ జిల్లా ఎనుమామూల సిఐ కిషన్..
- రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేత కామారెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి క్రీడామైదానంలో ఆదివారం రాత్రి పిఎస్ శశిధర్ (ఏఆర్ డిఎస్పి) మెమోరియల్ రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి.ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్ లో కామారెడ్డి జిల్లాకు చెందిన రామారెడ్డి ఫుట్ బాల్ క్లబ్,కరీంనగర్ ఫుట్ బాల్ క్లబ్ లు తలపడగా రామారెడ్డి ఫుట్ బాల్ క్లబ్ మొదటి స్థానంలో నిలువగా కరీంనగర్ ఫుట్ బాల్ క్లబ్ ద్వితీయ స్థానం సాధించాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా జడ్ పి చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి,వరంగల్ జిల్లా ఎనుమాముల సిఐ పి కిషన్ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతు మందమర్రి పట్టణం క్రీడాకారులకు పుట్టినిల్లు అని,నిత్యం పట్టణంలోని క్రీడమైదానం క్రీడాకారులతో విరాజిల్లుతున్నదని అన్నారు.స్థానిక ఫుట్ బాల్ క్రీడాకారుడు రోల్ల శ్రీకాంత్ ఎంతో శ్రమకు ఓర్చుకుని పట్టణంలో రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన సేవలను కొనియాడారు.సిఐ కిషన్ మాట్లాడుతు క్రీడల వలన క్రీడా కారులకు మానసికోల్లాసం పెంపొందుతుందని,అదేవిధంగా జీవితంలో క్రమశిక్షణ అనేది అలవాటు పడుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు చిన్ననాటి నుండే చదువుతోపాటు,క్రీడల పట్ల మక్కువ పెంచుకొని ముందుకు సాగాలని సూచించారు.నిత్యం క్రీడల సాధన వలన శరీర దారుఢ్యం మెరుగుపడడమే కాకుండా,భవిష్యత్తులో సమాజంలోని ప్రతి సవాలను ఎదుర్కొనే శక్తి అలవాటు పడుతుందని తెలిపారు.అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతు శశిధర్ మెమోరియల్ ఫుట్ బాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వాహకులు ఎంతో శ్రమకోర్చుకొని మందమర్రిలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమేనని నేటి ఓటమే రేపటి గెలుపుకు నాంది అని క్రీడాకారులకు సూచించారు.క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు.రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ లో రాష్ట్రం నలుమూలల నుండి16జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు వసతి భోజన సౌకర్యాలు ఉచితంగా కల్పించారు.ఈ క్రీడా పోటీలు విజయవంతం కావడానికి వరంగల్ సిఐ కిషన్,అంజనిపుత్ర సంస్థ ఎండి పిల్లి రవి,స్థానిక క్రీడాకారుల ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిదని నిర్వాహకులు శ్రీకాంత్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్,ఏఐటియూసి ఏరియా కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు విజయ్,క్రీడాకారులు కరుణాకర్,గుల్ల రమేష్,గంగాధర్,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో హెల్త్ క్యాంపులు



**ధర్మారం ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
ఈరోజు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత సూచనల మేరకు అసంక్రమిత వ్యాధులపై హెల్త్ క్యాంపులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళ్లెంరెడ్డిపల్లి, న్యూ కొత్తపల్లి నాయకమ్పల్లి, కటికనపల్లి, మేడారం, చింతలపల్లి గ్రామలలో బిపి, షుగర్, టిబి, కాన్సర్, మరియు జ్వర పీడితులకు రక్తనమునాలు సేకరించి ఆయా వ్యాధులకు గల మందులను అందించారు, మరియు ఎర్రగుంటపల్లి గ్రామంలోని బ్రిక్స్ లైన్ ఏరియాలో హెల్త్ క్యాంప్ నిర్వహించి మందులు ఇచ్చి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. మరియు క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. మరియు ధర్మారం గ్రామంలోని వాటర్ ట్యాంక్ లో నీటిని క్లోరినేషన్ టెస్ట్ స్పెషల్ ఆఫీసర్ ఏఈ, డిఈ, అండ్ సెక్రటరీ, గ్రామ సిబ్బంది ఆధ్వర్యంలో చే సారు.ఈ కార్యక్రమంలో డా. గౌతమ్ మండల్ లెవెల్ హెల్త్ ప్రొవైడార్స్ , హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం స్, అశాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ సేవలు మరువలేనివి



**మంథని ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
ముత్తారం మండలం ప్రజా పరిషత్ కార్యా లయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీ డీవో కలికోట శ్రీని వాస్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా కు బదిలి పై వెళుతున్న సందర్భంగా వీడ్కోలు సమవేశం ఏర్పాటు చేసి సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జక్కుల ముత్తయ్య, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు మండలాధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజల మనసులు గెలిచారంటే అతిశయోక్తి కాదని వారు అన్నారు.మండలము లో పంచాయతీ కార్యదర్శులు మమేకం చేస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి గ్రామ సభలు నిర్వహించి శ్రమదాన కార్యక్రమాలు చేపట్టడం ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసుకుంటూ చురుగ్గా పాల్గొంటూ విధులే పరమావధిగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో చేల్కల స్వర్ణలత అశోక్, వైస్ ఎంపీపీ సుధాటి రవిందర్ రావు,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌలి, యంపిటిసిలు బియ్యని శ్యామల సదానందం, వొద్ది తిరుమల తిరుపతి, రామగళ్ళ పోశమ్మ, ఎంపీవో వేనుమాదవ్, తాజా మాజీ సర్పంచ్ లు నూనే కుమార్, నేత్తేట్ల మహేందర్,తుంగాని సమ్మయ్య,గాదం శ్రవంతి శ్రీనివాస్, ఉప్పు సుగున శ్రీనివాస్, పర్స లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులకు న్యాయం చేయాలని వినతి

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్):**
దేవాపూర్ గ్రామపంచాయతీలో జరిగే ప్రజా అభిప్రాయ సేకరణలో స్థానిక గ్రామస్తులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కు పలువురు ఆదివాసీ సంఘం నాయకులు సోమవారం వినతి పత్రం చేశారు.గతంలో జరిగిన ప్రజాభిప్రాయాల సేకరణలో ఆయా గ్రామస్తులకు నష్టాలే ఎక్కువగా జరిగాయని,ఇసారైనా ఆదివాసులకు,గ్రామస్తులకు న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఓరియంట్ సిమెంట్ వర్క్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు,దేవాపూర్,మద్దిమడ,గట్రావుపల్లి గ్రామాల ఆదివాసి నాయకులు మడావి వెంకటేష్,కనకరాజు,పెంద్రం రాజు,అర్కా జైతు పటేల్,ఆత్రం ఆచ్యుత్ రావు,కొమ్ముల బాపు,రొడ్డ రాజం,జూగునాక ఆచ్యుత్ రావు,రొడ్డ రాజన్న,కొమురం జనార్దన్,సిడాం బరిక్రవు,సిడాం గణపతి,కొడప జయరాం ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు
# సత్వర పరిష్కారం చూపాలి



### -కలెక్టర్ భవేశ్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి: 12 నినాదం న్యూస్ :**
సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 31 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రైతే వెన్నుముక : వెంకయ్యనాయుడు

**గచ్చిబౌలి, నినాదం న్యూస్:** దేశానికి వెన్నుముక అయిన రైతులకు, మహా శక్తి అయిన మహిళలకు, దేశ భవిష్యత్ అయిన యువతకు తన పద్మ విభూషన్ అవార్డ్ ను అంకితమిస్తున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్ పురస్కారాన్ని వెంకయ్య నాయుడుకు ప్రకటించిన సందర్భంగా గచ్చిబౌలి అన్వయ కన్వెన్షన్ లో సోమవారం ఎంపి సృజన చౌదరి, మాజీమంత్రి కామినేని శ్రీనివాస్ అధ్వర్యంలో జరిగిన అభినందన సభలో వెంకయ్యనాయుడును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ఆర్ ఎస్ ఎస్ నేర్పిన క్రమశిక్షణ, నీతి నిజాయితీ, సమయపాలన ఉన్నత స్థాయికి చేరుస్తాయని అన్నారు. తాను రాజకీయాల్లో లేనని, ఇకపై వచ్చే అవకాశం కూడా లేదన్నారు. నేను నమ్మిన సిద్దాంతం నన్ను నమ్మిన పార్టీతోడ్పాటు కూడా ఉందన్నారు వెంకయ్య నాయుడు. తనకు ఈ అవార్డ్ లు అంటే నచ్చదని, అనేక విశ్వవిద్యాలయాలు డాక్టరేట్ లు ఇస్తామంటే వద్దన్నానని కానీ ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించిన ఈ పద్మ అవార్డ్ ను రాజకీయాలకు అతీతంగా ప్రకటించారని అందుకే ఈ అవార్డును స్వీకరిస్తున్నానని తెలిపారు. ఐదుగురు భారత ఆణిముత్యాలు అయిన మహనీయులకు భారతరత్న అవార్డులు ప్రకటించడం చాలా సంతోషంగా



ఉందన్నారు. మన తెలుగువాడు అయిన పివి నర్సింహ్మారావుకు భారత రత్న అవార్డు ప్రకటించడం అభినందనీయమన్నారు.ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయాలను అభినందిస్తున్నానని, మనం కూడా మన భారతీయ సంస్కృతీ మర్చిపోవద్దని,సాటి మానవుడికి సహకరించాలన్నారు వెంకయ్యనాయుడు. పిల్లలతో సమయం గడపాలని, కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లి తండ్రులను ఆఖరి క్షణం వరకు కాపాడుకోవాలని, పకృతితో కలిసి జీవించాలని సూచించారు. ఇప్పటి పిల్లలు ఏది కావాలన్న గూగుల్ ను సంప్రదిస్తున్నారని, ఇది ఎంతమాత్రం మంచిది కాదన్నారు. మన దేశ యువతకు సరైన నాయకత్వం అందించాలని, మన అందరం కలిసి శక్తివంతమైన భారత దేశాన్ని నిర్మించుకోవాలన్నారు. ఎంపీ సుజనా చౌదరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వెంకయ్య సేవలను గుర్తించి పద్మ విభూషన్ ఇవ్వడం సంతోషకరమని, భావి తరాలకు మెరుగైన విలువలను అందించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని, తెలుగు రాష్ట్రాల నుంచి జాతీయ స్థాయి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారన్నారు. రాజకీయాలు అంత సులభం కాదని, తాను రాజకీయాలు వదిలేయాలి అనుకున్నపుడు ఆయనే పోరాడాలి అని స్ఫూర్తి నింపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీమంత్రి కామినేని శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చుకు
# గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని నస్తూర్ పల్లి అటవీ ప్రాంతం లో వేటగాళ్ళ ఉచ్చుకి ఓ గ్రేహౌండ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పర్యటన నేపథ్యంలో గ్రేహౌండ్స్ దళాలు భద్రత రక్షణ చర్యల్లో భాగంగా అడవిలో కూంబింగ్ నిర్వహించడానికి కాటారం,మహదేవపూర్ మండలాల అటవీ ప్రాంతానికి వచ్చారు. కొంతమంది గ్రేహౌండ్స్ సిబ్బంది కాటారం మండలం లోని నస్తూర్పల్లి అటవీ ప్రాంతం లో కూంబింగ్ చేస్తున్నారు.అందులో 2012 బ్యాచ్ కి చెందిన ఆదిలాబాద్ జిల్లా నార్నూల్ మండలం రాజోలుగూడా గ్రామానికి ఆడె ప్రవీణ్(31) గ్రేహౌండ్ కమాండో కాలికి వేటగాళ్లు అమర్చిన విద్యుత్ వైర్ తగలడం తో షాక్ గురయ్యాడు. దీంతో ఆపస్మారక స్థితి లో ఉన్న ప్రవీణ్ ను పోలీసులు అంబులెన్సు లో తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.2012 బ్యాచ్ కి చెందిన ప్రవీణ్ కు భార్య లత హర్షవివాన్ కుమారులు ఉన్నారు. మారుమూల అటవీ ప్రాంతానికి చెందిన ప్రవీణ్



అదే అడవిలో వేటగాళ్ల ఉచ్చుకి బలికావడం తో కుటుంబసభ్యులు తీవ్రంగా రోదిస్తున్నారు.కాగా కూంబింగ్ నిర్వహిస్తూ వేటగాళ్ళ ఉచ్చుకి బలైన కమాండో మృతి విషయం తెలుసుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతికి గల కారణాలను తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్‌టీంకు కిట్లు బహుకరణ

**జవహర్ నగర్ ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :**
జవహర్ నగర్ స్థానిక తెలంగాణ క్రీడా పాఠశాలలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ అతడిక అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పాల్గొని అంతర్ జిల్లాల 19వ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్ కు వెళుతున్న మేడ్చల్ డిస్ట్రిక్ట్ టీంకు మేడ్చల్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కిడ్స్ డిస్ట్రిబ్యూషన్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మరియు తెలంగాణ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి ఈ స్టాండ్లీ జోన్స్ విచ్చేసి కిడ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ అహ్మదాబాద్ లో జరిగే 19వ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్న మీరు జిల్లా రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగటానికి ఇటువంటి గ్రామీణ స్థాయి



క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడాకారులు తమ తమ కోచ్ ల ఆధ్వర్యంలో ఉత్తమ శిక్షణలో ఎదిగి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు జిల్లా నుంచి ఎంపికైన 13 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి ఉత్తమ ప్రతిభతో ఎంపిక కావడం జరిగిందని ఆర్గనైజర్ కూరపాటి రాజశేఖర్ తెలిపారు ఈనెల 16 నుంచి 18 వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగే మెగా ఈవెంట్స్ లో మన మేడ్చల్ విద్యార్థులు పాల్గొనటం శుభపరిణామని తెలిపారు ముమ్మందు క్రీడాకారులు సత్ప్రవర్తనతో తల్లిదండ్రులకు పాఠశాలకు ప్రాంతానికి గ్రామానికి పేరు తీసుకురావాలని తెలిపారు ఎంపిక కాబడిన విద్యార్థులను ఈ టీంకు కోచ్ శ్వేత, మేనేజర్ గా ఓ అశోక్ కుమార్, లు ఎంపిక కావడం జరిగింది ఈ కార్యక్రమంలోఅథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అశోక్ కుమార్, దయాల్, శేఖర్, వరలక్ష్మిసురేందర్, గోపాల్ మరియు తల్లిదండ్రులు పాల్గొని జాతీయస్థాయి క్రీడాకారులను అభినందించారు అభినందించారు.

నినాదం సినిమా

### మహేశ్ సరసన
# ఇండోనేషియా బ్యూటీ



మహేష్‌బాబు, ఎస్ఎస్.రాజమౌళి కాంబోలో 'ఎస్ఎస్ఎంబీ 29' సినిమా ప్రకటించినప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ఇంకా ప్రారంభం కాలేదు కానీ సినిమాపై రకరకాల వార్తలు పుట్టుకొస్తున్నాయి. సినిమా కథ నుంచి నటీనటుల వరకూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. తాజాగా మరో వార్త నెట్టింట షికారు చేస్తోంది. ఈ చిత్రం హీరోయిన్ ఎవరనే అంశం ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. పాన్ వరల్డ్ స్థాయిలో ఈ సినిమాని తెరకెక్కించనున్న రాజమౌళి.. దానికి తగ్గట్లు విదేశీ నటులనూ ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారని టాక్. ఈ మేరకు ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయనే వార్త వైరల్ అవుతోంది. చెల్సియా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాజమౌళిని ఫాలో అవుతుండడంతో ఆ వార్తలకు బలం చేకూరిన్లట్టైంది. ఇంతకుముందు బాలీవుడ్ హీరోయిన్ ఒకరు మహేశ్ సరసన నటించే ఛాన్స్ ఉందంటూ గాసిప్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియాలంటే జక్కన్న నోరు విప్పాల్సిందే! ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి చివర్లో లేదా ఏప్రిల్‌లో ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని తెలుస్తోంది.చెల్సియా గురించి చెప్పాలంటే ఆమె జకార్తాలో చదువు పూర్తి చేసి 2013లో హాలీవుడ్ ఫిల్మ్ 'రి÷-రెన్'తో వెండితెరకు పరిచయం అయింది. తర్వాత 'స్ట్రీట్ సొసైటీ', 'హెడ్‌షాట్', 'మే ది డెవిల్ టేక్ యు' తదితర సినిమాలతో మంచి గుర్తింపు పొందింది. మరోవైపు, మార్వెల్ సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం క్రిస్ హెమ్స్‌వర్త్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించనున్నారని కథనాలు వస్తున్నాయి. వీటిలో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వెలువడాల్సిందే.

# షాడో ఇమేజ్ కాదు..దమ్ముంటే నేరుగా రాయండి

### విమర్శకులకు హరీష్ శంకర్ సవాల్


షాడో ఇమేజ్ పెట్టి కాదు.. దమ్ముంటే నా ఫొటో వేసి.. నిర్మాత ఇంట్లో మద్యం తాగాడని రాయ్.. అంటూ బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ÷ర్ అయ్యారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 'ఈగల్' మూవీ సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరీష్ శంకర్ అతిథిగా హాజరయ్యారు. 'ఈగల్' సినిమాపై వస్తున్న ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ.. తనపై లేనిపోని వార్తలు రాస్తున్న వారిపై ఆయన ఫైర్ అయ్యారు. మేము ఏ పొలిటికల్ అజెండా లేకుండా సినిమాలు తీయాలి. సినిమా అంటే ఒకటి కళాత్మకం.. రెండోది వ్యాపారం. నా సినిమా అన్ని పార్టీల వాళ్లు చూడాలని కోరుకుంటా. ఒక వర్గాన్ని దూరం చేసుకోవాలనే ఆలోచన నాకు ఎందుకు ఉంటుంది. పవన్ కళ్యాణ్ గారు కూడా నా గురించి చెప్పారు. 'మీరు సినిమా డైరెక్టర్. జనసేనకు సంబంధించి కానీ, వేరే ఇతరత్రా విషయాలలో కానీ మీరు రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదు'ని స్ట్రిక్ట్‌గా చెప్పారు. మేము ఏ సినిమా చేస్తున్నా.. హౌస్‌ఫుల్ అవ్వాలని అనుకుంటాం. మాకు ఎటువంటి అజెండాలు ఉండవు. కార్తిక్ రెండో సినిమా చేసుకుంటున్నాడు. మేము ఉన్నాం కదా.. మా మీద సెటైర్లు వేసుకోండి. మేము రెడీ. అతనిపై సెటైర్లు ఆపండి. ఒక చిన్న లైన్ మిస్ అవుతున్నాం. క్రిటిసిజమ్‌కి, ట్రోలింగ్‌కు తేడా తెలియకుండా




పోతుంది. విమర్శ వేరు.. ఎద్దేవా, ఎగతాళి వేరు. ఎవరో సోషల్ మీడియాలో ట్రోల్ చేశారంటే అర్థం ఉంది. మన రివ్యూస్ కూడా ట్రోల్ చేసే విధంగా ఉన్నందుకు బాధేస్తుంది. నాలుగు సంవత్సరాల నుండి సినిమా లేదు.. నిర్మాత ఇంట్లో కూర్చుని తెల్లవార్లు మద్యం తాగాడు ఓ డైరెక్టర్.. ఇతను పవన్ కళ్యాణ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టాడు అంటే.. ఇంకెవరు? మొత్తం రాసే ధైర్యం ఉండదు.. ఒక షాడో ఇమేజ్ పెడతారు. రా.. దమ్ముంటే నా ఫొటో వేసి.. హరీష్ శంకర్ తెల్లవార్లు తాగాడు అని రాయ్. నీ కౌంటర్‌కి నేను కౌంటర్ వేస్తాను. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటకు ముందు గ్యాప్ వచ్చింది అంటుంటాడు. నేనిప్పుడు రెండు సినిమాలు చేస్తున్నా. 'ఉస్తాద్ భగత్ సింగ్', 'మిస్టర్ బచ్చన్'. అతి త్వరలో పెద్ద హీరోలతో మరో రెండు సినిమాలు ప్రకటించబోతున్నా. ఇదేమన్నా ప్రొగ్రెస్ రిపోర్టా? మా నాన్నలాగా ఫీజ్ కట్టావా.. నేను ఏం చేస్తున్నానో నీకు చూపించడానికి?. నాలుగు కాకపోతే ఐదేళ్లు కుదరదు. నీకు ప్రాబ్లమ్ ఏంటి? నీ ఇంటికి వచ్చి ఏమైనా అడుగుతున్నానా? నా రెంట్ కట్టండని. ట్రోలింగ్ మాకేం కొత్తకాదు. మేము సినిమా రంగంలోకి అడుగుపెట్టేటప్పుడే.. మా అమ్మానాన్నలే మాపై మొదట ట్రోల్ చేశారు. సినిమా పుట్టాకే వెబ్‌సైట్స్ పుట్టాయ్. వెబ్‌సైట్స్ పుట్టాక సినిమా పుట్టలేదు. అన్నిటికి తెగించి.. ఎన్నో సౌకర్యాలు, సుఖాలు త్యజించి ఇక్కడకొచ్చి నిలబడ్డాం. అందరినీ అనడం లేదు. మళ్లీ అందరూ భుజాలు తడుముకోకండి. అని హరీష్ శంకర్ సీరియస్ అయ్యారు.

# మళ్లీ మేకప్ వేసుకోనున్న సమంత

మయోసైటిస్ అనారోగ్య కారణంతో సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన అగ్ర కథానాయిక సమంత మళ్లీ చురకుగా నటనకు రాబోతోంది . తను అంగీకరించిన చిత్రాలు, సిరీస్‌లు పూర్తి చేసి ప్రస్తుతం రెస్ట్‌లో ఉంది. ఈ గ్యాప్‌లో విదేశాల్లో చికిత్స పొందింది సామ్. తాజాగా సమంత నుంచి అభిమానులకు తీపి కబురు అందింది. సమంత బ్యాక్ టు వర్క్ అని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. త్వరలో మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు అభిమానులకు తీపి కబురు వినిపించింది. గతేడాది 'శాకుంతలం', 'ఖుషి' చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన సమంత 'సిటాడెల్' చిత్రీకరణ తర్వాత సినిమాల నుంచి విరామం తీసుకుంది. తాజాగా సినిమా చిత్రీకరణను మొదలు పెడుతున్నట్లు తెలుపుతూ ఇన్స్టా వేదికగా ఓ 'ఇప్పటికే చాలా మంది ఎప్పుడు షూటింగ్ సెట్‌లో కనిపిస్తారని అడుగుతున్నారు. ఇప్పుడు ఆ టైమ్ రానే వచ్చింది. 'నేను త్వరలో మళ్లీ నా పనిని ప్రారంభించబోతున్నాను. కొన్ని రోజులుగా నేను ఒక నిరుద్యోగిగా ఖాళీగా





ఉన్నాను. ఇటీవల నేనునా స్నేహితులు కలిసి హెల్త్ పాడ్‌కాస్ట్‌పై ఓ కార్యక్రమం చేశాం. త్వరలో దాన్ని విడుదల చేస్తాం' అని చెప్పారు సమంత. అయితే సమంత తదుపరి చిత్రాలు ఏంటనే విషయంపై ఎలాంటి క్లారిటీ లేదు. తను నటించిన సిటాడెల్ సిరీస్ విడుదలకు సిద్ధమవుతోంది. రాజ్ అండ్ డీకే ఈ సిరీస్‌కు దర్శకులు.

### విశ్వంభర కోసం
# రామోజీలో సెట్



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట ద ం ౖ క త ౖ ం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను వేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సెట్‌లో మెగాస్టార్‌తో పాటు విలన్స్‌పై భారీ యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నట్లు టాక్. అయితే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి గెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని యాక్షన్ విజువల్స్‌గా కూడా గూస్‌బంప్స్ తెప్పిస్తాయని తెలుస్తుంది. ఇక ఇదే గనుక నిజం అయితే మెగా ఫ్యాన్స్‌కు చాలా రోజుల తర్వాత ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# షీనాబోరా హత్య కేసు
### -నెట్‌ప్లిక్స్ డాక్యుమెంటరీ

2015లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసుపై డాక్యుమెంటరీ తీస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఇంద్రాణీ ముఖర్జియా స్టోరీ: బరీడ్ ట్రూత్' అనే పేరుతో ఈ డాక్యుమెంటరీ రానుండగా.. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రీసెంట్‌గా విడుదల చేసింది చిత్రబృందం. ఇక ఫస్ట్ లుక్‌తోనే ఈ డాక్యుమెంటరీకి ఫుల్ పాపులారిటీ రాగా తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 2015లో షీనాబోరా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కన్నతల్లే కూతుర్ని చంపేసిన వైనం అందర్నీ విస్మయానికి గురి చేసింది. ఏప్రిల్, 2012 సంవత్సరంలో 24 ఏళ్ల షీనా బోరాను తల్లి ఇంద్రాణి ముఖర్జీ, ఆమె అప్పటి డ్రైవర్ శ్యాంవర్ రాయ్, ఆమె మాజీ భర్త సంజీవ్ ఖన్నాలతో కలిసి కారులో గొంతుకోసి చంపారు. ఆ తర్వాత రాయ్‌గఢ్ జిల్లాలోని అడవిలో ఆమె మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఇంద్రాణి ముఖర్జీ గత ఆరున్నర సంవత్సరాలుగా జైలులో ఉండి మే 2022 లో జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఇంద్రాణి ముఖర్జీ జీవితం ఆధారంగా ఈ డాక్యూమెంటరీ రానున్నట్లు తెలుస్తుంది.